

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 9 జనవరి 2026 18 పేజీలు



# హద్దులు లేక.. ఆగమాగం

## ఎస్సారెస్పీ భూములకు హద్దులు కరువు

- పక్కన ఉన్న పట్టా భూములకు అడ్డంకులు
- రిజిస్ట్రేషన్, లోన్, ఇంటి పర్మిషన్లకు అడ్డంకులు
- ఎన్ఓసీ కోసం ఎస్సారెస్పీ, రెవెన్యూ శాఖల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- హద్దులు లేక పట్టదారులకు ఇబ్బందులు
- ఇదే అదునుగా ఎస్సారెస్పీ భూములు కబ్జా
- అధికారుల చర్యలకు లబోదిబో అంటున్న పట్టాదారులు
- తక్షణమే హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణలు తొలగించాలని డిమాండ్



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్ఎండి కాలనీ ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ (SRSP) భూముల వ్యవహారం తీవ్ర ఆగమాగంగా మారింది. ఈ భూములకు ఇప్పటివరకు స్పష్టమైన హద్దులు ( బౌండరీలు) నిర్ణయించకపోవడంతో కబ్జాదారులు ఇష్టానుసారంగా ఆక్రమణలకు పాల్పడుతుండగా, పక్కనే ఉన్న అసలైన పట్టాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టదారులు ఇంటి నిర్మాణ పర్మిషన్ కావాలన్నా, భూమి క్రయఉవిక్రయాలు చేయాలన్నా, లేదా బ్యాంకు లోన్ కోసం ప్రయత్నించినా ఎస్సారెస్పీ నుండి ఎన్ఓసీ తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు. దీంతో బాధిత పట్టాదారులు ఎస్సారెస్పీ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ లబోదిబో అంటున్నారు. 2లో

## అడ్డగోలుగా మట్టి రవాణా

- అక్రమంగా తరలిస్తున్నా చర్యలు శూన్యం
- పట్టించుకునే వారే కరువు..

సూర్య మెట్‌పల్లి:- (వివరాలు లోపలి పేజీల్లో)

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల 8 వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

సూర్య రాజన్న సిరిసిల్ల. (వివరాలు లోపలి పేజీల్లో)




## నీళ్ల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన మోసాలే

# తెలంగాణకు శాపాలు

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో





## సింగరేణి సంస్థను పరిరక్షించుకుందాం

- గోలేటి నుంచి సత్తుపల్లి వరకు కార్మిక యాత్ర 2లో
- మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్

సూర్య-గోదావరిఖని

# హద్దులు లేక...ఆగమాగం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

**- ఎన్ఓసీ కోసం అధికారులు చుట్టూ తిరుగుతున్న పట్టాదారులు**

ఇంటి నిర్మాణానికి పర్మిషన్ కావాలన్నా, భూమి క్రయవిక్రయాలకు లేదా బ్యాంక్ లోన్ కోసం వెళ్లాలన్నా ఎస్సారెస్పీ నుంచి ఎన్ఓసీ తప్పనిసరిగా కావాలని అధికారులు చెబుతున్నారు. దీంతో తమ సొంత భూములున్నా పట్టాదారులు ఎన్ఓసీ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది.

**- ఎస్సారెస్పీ ఉ రెవెన్యూ శాఖల మధ్య నెట్టిపారేయడం**

ఎన్ఓసీ కోసం ఎస్సారెస్పీ అధికారులను సంప్రదిస్తే, "ముందు రెవెన్యూ శాఖతో సర్వే చేయించి అనుమతి తెచ్చుకోండి" అని చెబుతున్నారు. రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్తే, "ఎస్సారెస్పీ భూములకు హద్దులే లేవూ మీరు ఉన్నది ఎస్సారెస్పీ భూమా? సొంత భూమా? చెప్పడం కష్టం" అంటూ చేతులు ఎత్తేస్తున్నారు. ఈ గందరగోళానికి ప్రధాన కారణం ఒక్కటే ం ఎస్సారెస్పీ భూములకు స్పష్టమైన హద్దులు లేకపోవడం.

**- కబ్జాదారులకు లాభరౌ అసలుదారులకు నష్టం**

ఈ లోపాన్ని ఆసరాగా చేసుకుని కబ్జాదారులు ఎస్సారెస్పీ నుంచి అనుమతులు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకుని భూములను ఆక్రమించుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మరోవైపు అసలు పట్టాదారులు తమ భూములను అమ్ముకోవాలన్నా, లోన్ తీసుకోవాలన్నా అధికారిక అడ్డంకులతో నలుగుతున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కూడా "ఎన్ఓసీ తీసుకురండి" అంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

**- సొంత భూములపై హక్కే లేకుండా పోయిన పరిస్థితి**

ఎస్సారెస్పీ అధికారులు "రెవెన్యూ పరిధి" అంటున్నారౌ
రెవెన్యూ అధికారులు "హద్దుల్లేవు" అంటున్నారౌ
ఇద్దరి మధ్య బాధితులు నలిగిపోతున్నారు. ఫలితంగా పట్టాదారులు తమ సొంత ఆస్తులపై హక్కులు వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది.



**- తక్షణమే హద్దుల ఏర్పాటు చేయాలి**

ఇప్పటికైనా ఎస్సారెస్పీ అధికారులు తమకు సంబంధించిన భూములకు స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేసి, కబ్జాదారుల ఆక్రమణలను తొలగించాలని బాధితులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. హద్దులు నిర్ణయించకపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని, భవిష్యత్తులో పెద్ద వివాదాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు.ఎస్సారెస్పీ భూములపై స్పష్టత లేకపోతేౌపట్టాదారుల సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నది స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

సూర్య, కరీంనగర్

అలకాపురి కాలనీ డివిజన్ నెంబర్ 9 లో 10 లక్షలతో సిసి రోడ్డు పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శివారు కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఇంకా పూర్తి చేయాల్సినవి చాలా ఉన్నాయని సాధ్యమైనంత వరకు నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుంట రాజేందర్ రెడ్డి చర్ల పద్మ,బత్తిని చంద్రయ్య, ఇన్నారెడ్డి,గంగుల దిలీప్, వేణుగోపాల్ కర్వా తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో ఘనంగా రోడ్డు భద్రతా ర్యాలీ

సూర్య, వీణవంక



రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక హైస్కూల్ విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలు చేశారు. వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పోలీసులు కోరారు. ?ప్రాణాలను పణంగా పెట్టి మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని వీధుల గుండా రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భోగి మంటలు, రంగ వల్లులు, గంగిరెద్దులు, పండగ సందర్భంగా చేసే పనులు, గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను కరస్పాండెంట్ వేణు మాధవ్ ప్రారంభించి ఉట్టిని కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి తరానికి మన సాంస్కృతి, సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తు ఉండేలా వీటిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందంగా వేసిన ముగ్గులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నీళ్ల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన మోసాలే తెలంగాణకు శాపాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల పాపాలే తెలంగాణ ప్రజల పాలిట శాపాలుగా మారాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని రేకుర్తి శుభం గార్డెన్స్‌లో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల బీజేపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, నీళ్ల విషయంలో రెండు పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయని ధ్వజమెత్తారు.నీళు ఉనిధులుఉనియామకాల నినాదంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రాన్ని దోచుకున్నాయని ఆరోపించారు. క్రిష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయానికి మొదటి దోషి కాంగ్రెస్సేనని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రిష్ణా నదిలో 811 టీఎంసీల నీటి వాటా ఉన్నప్పటికీ తెలంగాణకు 200 టీఎంసీలకు మించి వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వాలు అడ్డుకున్నాయని విమర్శించారు. గోదావరిలో 1486 టీఎంసీల నీటి వాటా ఉన్నా తెలంగాణలో 500 టీఎంసీలకు మించి వాడుకోలేదన్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలోనూ నీళ్ల విషయంలో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లిందని బండి సంజయ్ అన్నారు. క్రిష్ణా జలాల్లో తెలంగాణకు 575 టీఎంసీల వాటా రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలకే ఒప్పుకుని కేసీఆర్ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. అపెక్స్ కౌన్సిల్ సాక్షిగా జరిగిన ఈ ఒప్పందాన్ని తానే మొదట బయటపెట్టినట్లు తెలిపారు.పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89లో ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు, తెలంగాణలో రెండు ప్రాజెక్టులు ఉన్నప్పటికీ పాలమూరుఉరంగారెడ్డి ప్రాజెక్టు ప్రస్తావనే లేదని, అట్లాంటప్పుడు జాతీయ



హోదా ఎలా అడిగారని ప్రశ్నించారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయలేదని నిలదీశారు.నీళ్ల విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ ఉద్యమాలు చేసింది బీజేపీయేనని, అపెక్స్ కౌన్సిల్ సమావేశాల ఏర్పాటు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చిందీ బీజేపీయేనని తెలిపారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి లేఖలు రాసినట్లు గుర్తు చేశారు.అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని విమర్శించిన బండి సంజయ్, కాంగ్రెస్ 6 గ్యారంటీలపై చర్చ జరపాలని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ కోరాలని, నీళ్ల విషయంలో దక్షిణ తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చట్ట ప్రకారమే నీటి వాటా పంపిణీ జరగాలన్నదే బీజేపీ అభిమతమని, తెలంగాణకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## సింగరేణి సంస్థను పరిరక్షించుకుందాం

సూర్య-గోదావరిఖని:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉంది అని మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల ఊసే లేదని ఆరోపించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాల్పడుతుందని, పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు రూ.19 వేల కోట్లు ఉంటే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ.24 వేల కోట్ల బకాయిలు అయ్యాయని చెప్పారు. సింగరేణి సంస్థను రక్షించుకునేందుకు, కార్మికులకు జీతభత్యాలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటియుసి, ఐఎన్టియుసి సంఘాలు మెడికల్ బోర్డు నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని, దీంతో వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన, అశాంతితో గందరగోళంలో ఉన్నారని తెలిపారు.



సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను పరిరక్షించుకునేందుకు గోలేటి నుంచి సత్తుపల్లి వరకు కార్మిక యాత్ర నిర్వహించేందుకు గురువారం జరిగిన టీబీజీకేఎస్ కోర్ కమిటీలో నిర్ణయం తీసుకున్నట్లు ఈశ్వర్ తెలిపారు. సింగరేణి కార్మికులతో పాటు తెలంగాణ ప్రజలు తాము చేపట్టేటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షులు మెడికల్ సంపత్ కుమార్, మంగీలాల్, కూసన వీరభద్రం, ప్రభాకర్ రెడ్డి, సదానందం, వడ్డేపల్లి శంకర్ తోపాటు 11 డివిజన్ ల ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**- రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే వారికి రూ.25 వేల ఆర్థిక సహాయం**

**- ఆసుపత్రుల్లో రూ.1,50,000 వరకు క్షతగాత్రులకు వైద్య సహాయం - రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- రవాణా శాఖా ఆద్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు**

**- హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే**



**సూర్య తంగళ్లపల్లి**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో రవాణా శాఖా ఆద్వర్యంలో డ్రైవర్లు, స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు.ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రోడ్డు భద్రతా బాధ్యత. ప్రమాదాల నివారణ పై పాటలు ఆలపించి అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా అధి కారులు, డ్రైవర్లు, స్కూల్ విద్యార్థులు రహదారి ప్రతిజ్ఞ చేశారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృతి చెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 268 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ఎక్కడైనా ఆసుపత్రికి వెళ్తే రోడ్డు ప్రమాద బాధితులే ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని తెలి పారు. రోడ్డు ప్రమాదాల్లో మొదట బాధితులు డ్రైవర్లేననీ, ప్రతి డ్రైవర్ రోజు వాహన భద్రత ప్రతిజ్ఞ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్ళాలని సూచించారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంతో డ్రైవర్ తోపాటు ఎదుటివారి జీవితాలు ఇబ్బంది పడుతాయని తెలిపారు. అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు. ప్రయా ణికులతో మర్యాదగా ఉండాలని సూచించారు.





ప్రతి నెలా రోడ్డు సేఫ్టీ కమిటి మీటింగ్ ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్,రవాణా శాఖా, ఆర్టీసీ అధికా రులతో సమావేశం పెడుతున్నామని, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, నివారణ చర్యలు, సైన్ బోర్డ్స్ ఏర్పాటు తదితర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించేం దుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్ల డించారు. రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన కల్పించాలని, వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి పెట్రోల్ పోయవద్దనే ఆదేశాలు ఇస్తామని, నో హెల్మెట్ .. నో పెట్రోల్ అమలు చేస్తామని తెలిపారు. అందుబాటు ధరలో ఉండే హెల్మెట్ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తీసుకోవాలని, వాహనం ఎక్కినప్పటి నుంచి కింద దిగే వరకూ సెల్ ఫోన్ వినియోగించవద్దని వాహనదారులకు సూచించారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకు వెళ్లి ప్రాణాలు కాపాడే వారికి ప్రభుత్వం రహవీర్ గుడ్ సామ్ర తాన్ కింద రూ. 25 వేల సహాయాన్ని అంది స్తుందని, రోడ్డు ప్రమాద బాదితులకు ఆసుపత్రి లో రూ.1 లక్ష 50 వేల వరకు వైద్యం పొందే సదుపాయం ఉందని వెల్లడించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి డ్రైవర్ ఫోన్ వినియోగించ వద్దని ఎస్పీ మహేష్ బీ గితే సూచించారు. అపరిచిత డ్రైవర్లు వస్తే పోలీసులకు సమా చారం ఇవ్వాలని కోరారు.స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని స్పష్టం చేశారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నా యని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచిం చారు. ద్విచక్ర వాహనదా రులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియో గించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు భద్రత చర్యలు పకడ్బందిగా తీసుకోవడంతో గత ఏడా దితో పోలిస్తే 40 శాతం ప్రమాదాలు తగ్గాయని వెల్లడించారు. అసలు ప్రమాదాలే జరవద్దని ఆకాంక్షంచారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు.

**- ప్రత్యేక చొరవతో ప్రతి నెలా రోడ్ సేఫ్టీ మీటింగ్**

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొర వతో ప్రతి నెలా రోడ్ సేఫ్టీ మీటింగ్ పెడుతున్నా రని, బ్లాక్ స్పాట్స్ నియంత్రణకు చర్యలు తీసు కుంటున్నారని, రోడ్డు పైకే వచ్చే చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర భద్రత చర్యలు చేపడుతు న్నారని సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు కొనియాడారు.

**- టైడ్స్ పరిశీలన**

అక్కడే ఉన్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా సిములేటర్ పై ఎస్పీ కూర్చుని దాని వినియోగం తెలుసుకు న్నారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన ఇంజిన్, ఇతర వాహనాల విడిభాగాల వినియోగం తదితర దురై మురుగన్ వివరించారు. ఇక్కడ ఎందరికి ట్రైనింగ్ ఇవ్వవచ్చు,ఉపయోగాలు తదితర అంశా లు ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మన్, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు ప్రకాశ్ రావు, శ్రీనివాస్, ఎంవీఐ వంశీధర్, ఏ ఎంవీఐలు రజనీ దేవి, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగంగా మద్యం తాగినా, తాగి వాహనం నడిపినా కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే - ఒక్క రోజే 116 మందిపై కేసులు నమోదు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై, మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివా రణే లక్ష్యంగా పోలీసు శాఖ తనిఖీలు ముమ్మరం చేసిందని ఆయన వెల్లడించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు భారీగా కేసులు నమోదు చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 61 మందిపై కేసులు నమోదు చేయడంతోపాటు మద్యం తాగి వాహనాలు నడిపిన 55 మందిపై కేసులు నమో



దు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని తీవ్రంగా పరి గణిస్తున్నామన్న ఎస్పి, లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలపై ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాలు, జైలు శిక్షలతో పాటు వారి డ్రైవింగ్ లైసెన్స్ లను రద్దు చేయా లని రవాణా



శాఖకు సిఫారసు చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజూ తనిఖీలు కొనసాగుతాయని, ప్రజలు చట్టానికి సహకరిం చాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

## ప్రజా సమస్యలు ప్రచురించడంలో "సూర్య దినపత్రిక" ప్రత్యేకం

**- 'సూర్య దినపత్రిక-2026' క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్ మారుతీ రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**



ప్రజా సమస్యలు పరిచరించడంలో సూర్య దినపత్రిక ప్రత్యే కమైందని, తహసీల్దార్ మారుతీ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గంభీరావుపేట తహసి ల్దార్ కార్యాలయంలో సూర్య యాజమాన్యం ముద్రించిన సూర్య దినపత్రిక నూతన 2026 క్యాలెండర్‌ను మండల విలేఖరి బొంగు మల్లేశం యాదవ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా పనిచేస్తాయని ప్రజా సమ స్యల పరిష్కారం కోసం సూర్య దినపత్రిక సేవలు అభినందనీయమని తహ సీల్దార్ మారుతీరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రశాంత్, ప్రవీణ్, జర్నలిస్ట్ సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల సర్పంచ్ ఫోరం ఎన్నిక

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు మండల కేంద్రంలోని దత్త సాయి గార్డెన్స్ లో గురువారం రోజున సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా బదనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మానం చేయగా ఆ తీర్మానాన్ని సాయంత్రం పత్రికలకు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండలంలోని సర్పంచుల,పాలకవర్గంల సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాడుతానని, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు.తనను మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సర్పంచ్‌ల అంద రికీ ధన్యవాదాలు తెలియజేశారు. తనతోపాటు ఎన్నికైన కార్యదర్శి మా చిట్టి లక్ష్మణ్ చిప్పలపల్లి, ఉపాధ్యక్షుడుగా భూక్య రాజు నాయక్ మోర్రాపూర్, సం యుక్త కార్యదర్శి పెద్దిగారి యాదమ్మ పోతుగల్, కోశాధికారి పెండ్యాల మహిపాల్ రెడ్డి కొండాపూర్, కార్యవర్గ సభ్యులుగా బొమ్మెన ఆంజనేయులు చికోడు, భూక్య సరిత సేవాలాల్ తండా, కోటగిరి ఎల్లవ్వ రామలక్ష్మణ పల్లే, దొనుకుల రాజమల్లవ్వ మద్దికుంట లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల సమస్యల పరిష్కారానికి కృషి

**- సమీక్ష సమావేశంలో సర్పంచ్**

**సూర్య ఇల్లంతకుంట**



మండలంలోని వేల్జి పూర్ గ్రామంలోని వార్డు సమస్యల పరిస్కారానికి కృషి చేద్దాం అని నూత నంగా ఎన్నికైన సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతిలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వార్డుల్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. అంతేకాకుండా విద్య,వైద్యంకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. త్వరలోనే వార్డు మెంబర్ల సహకారంతో గ్రామ ప్రజల సహకారంతో నూతన పనులకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. ప్రజల సహాయ సహకారంతో గ్రామాభివృద్ధికి బాటలు వేసేలా సమిష్టిగా ముందుకు వెళదామన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వున్నారు.

# అడ్డగోలుగా మట్టి రవాణా

**- అక్రమంగా తరలిస్తున్నా చర్యలు శూన్యం - అధికారుల అలసత్వం - పట్టించుకునే వారే కరువు**
**- రూ.లక్షలు దండుకుంటున్న అక్రమార్కులు - ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల వేడుకోలు**

**సూర్య మెట్‌పల్లి**

ప్రకృతి సంపదను కాపాడాల్సిన అధికార యంత్రాంగమే పట్టించుకోకపోవడంతో మట్టి మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. పట్టణ శివారులోని మైసమ్మ,గుండు గుట్ట, ఇబ్రహీంపట్నం మండలం మేడిపల్లి శివారులోని కుందేళ్ళ గుట్ట నుండి రాత్రిపూట విచ్చలవిడిగా పొక్లెయిన్, జేసీబీలు, ట్రాక్టర్లు టిప్పర్లతో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారు. నిత్యం చూస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి సంపదను అక్రమార్కులు దోచుకుపోతుంటే అత్యవసర పరిస్థితుల్లో విపత్తులు ఎదురైనప్పుడు ఆదుకునే వారెవరంటూ



స్థానికులు వాపోతున్నారు. మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారుల కళ్ల ముందు ఈ తతంగం జరుగుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.ఎన్నో మార్లు పత్రికల్లో అక్రమ మట్టి రవాణాపై కథనాలు వెలువడినా ఏ యంత్రాంగం కూడా ఇప్పటికీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అసలు అధికార యంత్రాంగం ఉందా అనే ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి.

**- రాత్రి పూట రవాణా...**

మట్టి మాఫియా రాత్రిపూటనే అడ్డగోలుగా అక్రమంగా మట్టి రవాణాను జోరుగా కొనసాగిస్తున్నారు. 24 గంటలు పనిచేసే అధికారులు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు ఈ అక్రమ మట్టి రవాణా నడుస్తున్నప్పటికీ ఏ ఒక్క రోజు కూడా ఎందుకు పట్టుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం అక్రమ మట్టితో పాటు ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి భాధ్యత

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2026 బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2026 బైక్ ర్యాలీని జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని




సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదన్నారు. వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్ సేఫ్టీ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. హెల్మెట్ ధరించండి ఉ ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జిల్లా అధికారులు, రవాణా శాఖ, పోలీస్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ స్థాయిల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ హిత రంగోళి పోటీలు

**- ప్రకృతి సిద్ధమైన రంగులతో ముగ్గులు వేసి సందడి చేసిన విద్యార్థినులు**

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానామస్)లో ఈకో క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నాడు "పర్యావరణ హిత రంగోళి" పోటీలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రసాయన రంగులకు స్వస్తి పలికి, ప్రకృతిలో లభించే వనరులతో అద్భుతమైన రంగులను తయారు చేసి రంగవల్లులను తీర్చిదిద్దారు.

**- సహజ రంగుల తయారీ ఇలా**

ఈ పోటీల కోసం విద్యార్థినులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మందార పువ్వులు, శంకు



పుష్పాలు, బంతి పూలు వివిధ రకాల ఆకులను సేకరించి, వాటి నుంచి రసాన్ని తీశారు. ఈ రసాలను బియ్యప్పిండిలో కలిపి ఆరబెట్టడం ద్వారా ఎరుపు, పసుపు, ఆకుపచ్చ నీలం రంగులను సహజసిద్ధంగా తయారు చేశారు. వీటితో పాటు వివిధ రకాల పూలరేకులు, ఆకులను ఉపయోగించి వేసిన ముగ్గులు కళాశాల ప్రాంగణంలో అందరినీ విశేషంగా ఆకర్షించాయి.

**- పర్యావరణ పరిరక్షణే లక్ష్యం**

ఈ సందర్భంగా ఈకో క్లబ్ కోఆర్డినేటర్ డా. డి. సుజాత మాట్లాడుతూ రసాయన రంగుల వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని వివరించారు. రాబోయే సంక్రాంతి పండుగను కూడా ప్రతి ఒక్కరూ ఇలాంటి పర్యావరణ హితమైన రంగులతోనే జరుపుకోవాలని, ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా. ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.చంద్రయ్య, అధ్యాపకులు జి.నీరజ, డా.వాసవి, డా. శ్రీలత, సునీత, గీత, మాధవి, వీణ, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## నీరజ చంద్రన్‌కు సభా సమన్వయ కర్త పురస్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర సారస్వత సమితి ఆధ్వర్యంలో గుంటూరులో మూడు రోజులపాటు జరిగిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో కవి సమ్మేళనం వేదిక సమన్వయకర్తగా వ్యవహరించిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహితీ పీఠం జగిత్యాల సమూహ ప్రధాన అడ్మిన్ రచయిత్రి చౌటపల్లి నీరజ చంద్రన్ ను అదే వేదికపై ఘనంగా సన్మానించారు. 1058 కవులతో జరిగిన కవి సమ్మేళన వేదికకు కవయిత్రి నీరజ చంద్రన్ సమన్వయకర్తగా వ్యహరించారు. ఈ వేదికపై చౌటపల్లి నీరజ చంద్రన్ హైకోర్టు న్యాయ



మూర్తి బి. కృష్ణ మోహనరావు, ఆంధ్రప్రదేశ్ సభాపతి అయ్యన్న పాత్రుడు, గజల్ శ్రీనివాస్ తదితర ప్రముఖులు ఆమెను గౌరవ సభా సమన్వయ కర్త పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు, మాడిశెట్టి శ్రీనివాస్, కవయిత్రి లక్కరాజు శ్రీలక్ష్మి, ఓదెల గంగాధర్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## గోడౌన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న గోడౌన్ నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గురువారం తనిఖీ చేశారు. పనుల ప్రగతిని ప్రతిరోజూ నివేదించాలని కూడా ఆదేశించారు. అలాగే నిర్మాణ పనులు మరింత వేగంగా జరిగేలా కార్మికుల సంఖ్యను పెంచాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడకుండా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.

## చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన జీవన్ రెడ్డి

**సూర్య పెగడపల్లి**



పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలోని నంచర్ల గ్రామంలో గురువారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి చైర్మన్ రాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మాజీ సర్పంచులు గోలి మహేందర్‌రెడ్డి తాటిపర్తి శోభారాణి, గాజుల రాకేష్ నంచర్ల ఉపసర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి నాయకులు గంగ మల్లేశం, ముంజ మధుకర్, సాయిల్ల రాకేష్, సుంకె రాదకొల్లూరి కుమార్, పచ్చిమట్ల మహేష్, జగన్ చేపూరి మహేందర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య కొడిమ్యాల**



మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామ సంఘాల విఓఏలు,విఓ పాలక వర్గ సభ్యులు ఘనంగా సన్మానించి,అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపియం మల్లేశం,సీసీ,సర్పంచ్ మాళవిక శ్రీకాంత్ యాదవ్, కమల,స్వరూప,వివిధ గ్రామ పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య అధ్యక్షులుగా వెంకటకృష్ణ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం భూపతిపూర్‌లోని లక్ష్మ నరసింహ స్వామి దేవాలయంలో దూపదీప నైవేద్య అర్చక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగరాజు మహీంద్రా చారి,ప్రధాన కార్యదర్శి అల్వాలా ఆత్మరాం,సహాయ కార్యదర్శి దేశ్ ముఖ్ ఫణిందర్ శర్మ,ప్రచార కార్యదర్శి బ్రహ్మన గారి శంకర్ శర్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో కాకుస్తం వెంకట కృష్ణను రాయికల్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు నాయకులు ప్రకటించారు.కార్యక్రమంలో అర్చకులు తిరునహరి శేఖర్,జక్కాపురం శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్,కోటగిరి శ్రీనివాస్,తిరుణగరి శ్రీకాంత్,సాయికుమార్, ప్రదీప్, రమణ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట

**సూర్య కొడిమ్యాల**



గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు సబ్ ఇంజనీర్ మధుకర్ రెడ్డి అన్నారు.గురువారం కొడిమ్యాల మండలం దమ్మయ్యపేట గ్రామంలో ప్రజాబాట నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు,సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీట్ల అనూష శేఖర్,లైన్ మెన్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

శుక్రవారం 9 జనవరి 2026 5


### పాఠశాలల అభివృద్ధి పనులను

# నాణ్యతతో నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలి

**- జనవరి 26 నాటికి తాహసిల్దార్ నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పాఠశాలల అభివృద్ధి పనులను నిర్ణిత గడువు లోగా నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి, ఊషన్న పల్లి, తారుపల్లి, పందిళ్ళ, మిర్జంపేట, మెట్ల పల్లి, మడిపల్లి కాలనీ, పెద్ద రాతుపల్లి, గ్రామాలలోని పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను, పల్లె దవాఖాన, శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ గోడౌన్, నిర్మాణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మంజూరు చేసిన ప్రహరి గోడలు, పాఠశాల పెయింటింగ్ పనులు వేగవంతం చేస్తూ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గేటు నిర్మాణ పనులు, ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ పనులు నెల రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఊషన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంటర్ లాకింగ్ టైల్స్ పనులు 40 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన డైనింగ్ హాల్స్‌ను వినియోగంలోకి తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. మీర్జంపేట పాఠశాలల వంట గదిలో ఎగ్జిట్ ఫ్యాన్, లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పెదరాత్ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వద్ద నిరుపయోగంగా ఉన్న గదిని ఉపయోగంలోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయపు పెండింగ్ పనులు పూర్తి చేసి జనవరి 26 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో రైతులకు అవసరమైన మేర యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఎవరు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీరాంపూర్ మండలంలోని గోదాములను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జగదీశ్వరరావు, ఎంపీడీవో కే.రామ్మోహన్, మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్, వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున, సర్పంచులు తులా మనోహర్ రావు, రేకుల జ్యోతి-రఘు, గాజనవేన స్వరూప-సదయ్య, పోషాల శైలజ సదానందం, రావిశేట్టి లతా సారయ్య, అడిగొప్పుల రాణి-మోహన్, తీగల నాగరాజు, మిట్టపల్లి కొమురయ్య, ఉప సర్పంచులు మేడి అశోక్ గౌడ్, దర్ముల రవి, ఆర్ విష్ణువర్ధన్, నరెడ్ల మోహన్, మూల శ్యామల-కుమారస్వామి, ఆమిదాల స్వామి, తూడి భారతి-మల్లయ్య, బొమ్మెళ్ల సుమలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటి సర్వే

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మండలంలోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటి సర్వే చేశారు. దీనిలో భాగంగా ఓటు హక్కు లేని వారిని గుర్తించి వారికి ఓటు హక్కు దాని నియమ నిబంధనలు తెలియజేస్తూ దాదాపు 30 మంది పేర్లను నమోదు చేసుకున్నారు. వృద్ధాప్య, వికలాంగులు, వితంతు పెన్షన్ దారులను గుర్తించి 50 మంది పేర్లను నమోదు చేశారు. గ్రామంలోని చెత్తను తొలగించి శుభ్రపరిచారు. గాయత్రి కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందర్ నాలుగు రోజులు వాలంటీర్లు చేసిన సేవా కార్యక్రమాలు, విద్యార్థులు నేర్చుకున్న, అవగాహన చేసుకున్న విషయాలు వారి అనుభవాలు అడిగి తెలుసుకున్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుష్య మాసం గురువారం రోజున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పనకంటి మురళీ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారని, ఇప్పటినుండి ప్రతి రెండో గురువారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహోవాది జలజ-సత్యనారాయణ తెలిపారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

**సూర్య-సుల్తానాబాద్**



పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సామల హరికృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో గురువారం ఆయన అభిమానులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల రాజేంద్రప్రసాద్, దూడం లింగమూర్తి, దాసోహం వెంకటేశ్వర్లు, సాజిద్, సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలి

**- డా.మారం తిరుపతి యాదవ్**

**సూర్య జూలపల్లి**

గ్రామ పంచాయతీ అభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ డా.మారం తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా సమిష్టి కృషితో పాలకవర్గం పని చేయాలని కోరారు. గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తించి అవార్డు పొందే విధంగా పాలకవర్గం కృషిచేసి జూలపల్లి ఖ్యాతిని పెంచాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి, సంక్షమానికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు గ్రామ వాసిగా అందిస్తానన్నారు. సర్పంచ్ పాఠకుల అనుషతోపాటు ఉప సర్పంచ్ కొప్పుల మహేష్, వార్డు సభ్యులు మేర శ్రీనివాస్, మేరుగు రమేష్, మల్లెత్తుల నర్సయ్య, ఏదుల్ల కనకయ్య, గీస స్వప్న, మహ్మద్ అంకూస్, బొంగాని వనిత, పాఠకుల జ్యోత్స్న, తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాఠకుల అనిల్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, అమరగాని ప్రదీప్ కుమార్, నాయకులు నగునూరి సురేష్, బొంగాని రమేష్, మానుమండ్ల శ్రీనివాస్, పాఠకుల నర్సయ్య, మారం వెంకటరమణ, వెంకటేశం, మల్లెత్తుల కనకయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## భూసేకరణ కోసం సహాయ, సహకారాలను అందించాలి

**- కలెక్టర్ కోయ శ్రీహర్షను కోరిన జీఎం సుంకర మధుసూదన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



భూసేకరణ కోసం సహాయ, సహకారాలను అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను గురువారం ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూ దన్ కోరారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షని నూతనంగా బాధ్యతలను స్వీకరించిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి పరిచయం చేసుకున్నారు. సింగరేణి సంస్థ రామ గుండం-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వారికి తెలియజేసి, ఏరియాలోని వివిధ గనుల విస్తరణలో భాగంగా భూసేకరణ కోసం సహా య, సహకారాలను అందించాలని వారిని కోరారు. అనంతరం ఎస్.డి.సి. బాణోత్ రాములుని మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్స్ మేనేజర్ కనవేన ఐలయ్య, జూనియర్ ఎస్టేట్స్ అధికారి మణిదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌ని సన్మానించిన రిటైర్డ్ డిపిఎంఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక-ప్రశాంత్ లను రిటైర్డ్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ (డిపిఎంఓ) కొప్పుల తిరుపతిరావు-జయలక్ష్మి దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఎన్నికల్లో వీరిద్దరు గెలుపొందడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. గ్రామానికి మరింత సేవలు చేయాలని కోరారు.

## సమ్మక్క సారలమ్మ దుకాణ సముదాయాల వేలం పాట

**సూర్య ఎలిగేడు**



లాలాపల్లి, ఎలిగేడు గ్రామ శివారులోని పెల్లి పోరు గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర యొక్క దుకాణ సముదాయాల వేలంపాటను గురువారం మండల కేంద్రం లోని కోదండ రామాలయం ప్రాంగణంలో జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ అధ్యక్షులు తాటికొండ సాగర్ మాట్లాడుతూ. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు జాతర జరిగే పెల్లి పోరు గుట్ట అభివృద్ధికి ప్రత్యేక కమిటీ వేసి నిధులు సేకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ ఉపాధ్యక్షులు అడ్డగుంట రవి గౌడ్, కోశాధికారి అమ్ముల కుమారస్వామి, ఎలిగేడు, లాలపల్లె సర్పంచులు కప్పల ప్రవీణ్, వెంకట్ రెడ్డి ఎలిగేడు ఉప సర్పంచ్ ముంజం నరేష్ కుమార్ మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య మాజీ ఉపసర్పంచ్‌లు కోరుకంటి వెంకటేశ్వరరావు, గుడుగుల మహేందర్, సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తారుపల్లి పాఠశాలకు 4.5 లక్షలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని తారుపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు రూపాయలు నాలుగు లక్షల 50 వేలు జిల్లా పాలన అధికారి కోయ శ్రీహర్ష మంజూరు చేసినట్లు మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ తెలిపారు. పాఠశాలలలోని విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచీలు, పాఠశాలలకు రంగులు వేయుటకూగాను వెచ్చించాలని కోరారు. అడిగిన వెంటనే డబ్బులు మంజూరు చేసినందులకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్యాంసుందర్ రెడ్డి, రమేష్, స్థానిక సర్పంచ్ గాజనవేన స్వరూప-సదయ్యలు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీడీవో రామ్మోహన చారి, ఏఓ నాగార్జున, ఎంపీఓ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు వన్ హాస్పిటల్స్ చేయూత

## - 250 స్టేషనరీ కిట్ల పంపిణీ... - పాల్గొన్న కలెక్టర్

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ప్రారంభించిన ప్రీ-ప్రైమరీ (నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ) విభాగాల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో అమలవుతున్న చిన్నారి విద్యా కార్యక్రమాలకు మద్దతుగా వన్ హాస్పిటల్స్ (One Hospitals) మేనేజింగ్ డైరెక్టర్ డా. మహేష్ రెడ్డి మర్రి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన 250 స్టేషనరీ కిట్లను కలెక్టర్ ప్రశంసించారు.తిమ్మాపూర్ మండలం పర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఈ స్టేషనరీ కిట్లను ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడం, విద్యార్థుల నమోదు పెంచడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చిన్నారులకు అవసరమైన విద్యా సామాగ్రి అందించడం వారి చదువుపై ఆసక్తి పెంచుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆలయ చైర్మన్లు, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులతో సమీక్షించారు.వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని, ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ట్రాఫిక్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్ తదితర విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో సుధాకర్ ఆలయ అర్చకులు నాగరాజు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య కరీంనగర్**



ప్రతిమ ఫౌండేషన్, వికాస తరంగిణి సంయుక్త ఆధ్వర్యంలో, తీగలగుట్టపల్లి 1వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం తీగలగుట్టపల్లి 2వ డివిజన్ బస్తీ దవాఖానాలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.డివిజన్ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై 2డీ ఎకో, ఈసీజీ, పాప్‌స్మియర్, మామోగ్రఫీ, ఎక్స్‌రేలు, కంటి వైద్య పరీక్షలు తదితర సేవలు పొందారు. అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు వైద్యులు తగిన సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజగోపాల్ శిబిరాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వెల్నెస్ సెంటర్‌లో ఇక మందుల కొరత ఉండదు

## - సూపరింటెండెంట్ వీరారెడ్డి హామీ

**సూర్య కరీంనగర్**



గత నెల రోజులుగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని వెల్నెస్ సెంటర్‌లో పెన్షనర్లు, ఉద్యోగులకు అవసరమైన బీపీ, షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్ తదితర మందుల కొరతపై జిల్లా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జీపీఏటీ) జిల్లా శాఖ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై గురువారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మందుల కొరత కారణంగా ప్రతిరోజూ పలువురు పెన్షనర్లు, ఉద్యోగులు వెనుదిరుగుతున్నారని తెలియజేశారు. స్పందించిన సూపరింటెండెంట్ ఇకపై మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని, అవసరమైన మందులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసి త్వరగా తెప్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు సూపరింటెండెంట్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భేటీలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు కోల రాజమల్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామోదర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు హనుమంతరావు, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ రావు సేవలు మరువలేనివి

## - జిల్లా అధ్యక్షుడు మెతుకుసత్యం

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం పూర్వ అధ్యక్షుడు స్వర్గీయ మచ్చ ప్రభాకర్ రావు సేవలు మరువలేనివని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకుసత్యం అన్నారు. మచ్చ ప్రభాకర్ రావు వర్ధంతి పురస్కరించుకొని కరీంనగర్‌లోని ఆదర్శ చేనేత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మచ్చ ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీల ఐక్యత కోసం రాష్ట్రమంతా పర్యటించి కమిటీలను వేసి పద్మశాలీలను ఐక్యత కోసం కృషి చేశాడన్నారు. చట్టసభల్లో రాణించాలంటే రాజకీయంగా ఎదగాలని రాజకీయ సింహ గర్జన పేరుతో హైదరాబాదులో పెద్ద ఎత్తున బహిరంగ సభను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉద్యోగిగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పదవీ విరమణ అనంతరం సంఘానికి విశేషంగా సేవ చేసాడని కొనియాడారు.వీరు రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు శ్రీపతి వెంకటేశం,నాయకులు భోగ మధుసూదన్,తుమ్మ కొండయ్య,భోగ భద్రయ్య, తుమ్మ కొండయ్య,భద్రయ్య,వోద్నాల రాజేశం,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# భారత సంస్కరణ ఉద్యమాల చరిత్రనే 'పూలే' సినిమా

## - నిర్మాత పొన్నం రవిచంద్ర

**సూర్య కరీంనగర్**



సుపదా క్రియేషన్స్ బ్యానంపై నిర్మించిన 'పూలే' చిత్రం భారత సంస్కరణ ఉద్యమాల చరిత్రకు మైలురాయిగా నిలుస్తుందని నిర్మాత, సినీ విమర్శకుడు పొన్నం రవిచంద్ర తెలిపారు. ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూలే దంపతులు మహిళల విద్యకు పునాది వేసిన ఆది గురువులని, దళితులు, స్త్రీలు, బహుజనులపై జరిగిన సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటాన్ని ఈ చిత్రంలో ప్రతిబింబించామని చెప్పారు. హిందీలో రూపొందిన ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు చేరువ చేయడం సామాజిక బాధ్యతగా భావించామన్నారు. డైలాగ్ రైటర్ కత్తి చేతన్ మాట్లాడుతూ ఇది వ్యాపార చిత్రంకాదని, సామాజిక సంఘర్షణలను ప్రతిబింబించే కళాత్మక చిత్రం అని అన్నారు.ప్రీవ్యూ షో చూసి చిత్ర బృందాన్ని అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులకు చిత్ర బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సినిమాకు వినోదపు పన్ను తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంత మహదేవన్ దర్శకత్వంలో ప్రతీక్ గాంధీ, పత్రలేఖ పాల్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం జనవరి చివరి వారంలో విడుదల కానుంది.

# తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీల అధ్యయన కమిటీలో గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్**



తెలంగాణ జాగృతి నూతన రాజకీయ పార్టీగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల అధ్యయన కమిటీలో కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్‌ను సభ్యుడిగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు.రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీల విధానాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ కమిటీలో రాష్ట్రస్థాయి నాయకులతో పాటు హరిప్రసాద్‌కు స్థానం కల్పించడంపై కరీంనగర్ జిల్లా జాగృతి నాయకులు కవితకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి బలోపేతం లక్ష్యంగా వివిధ అంశాలపై ఏర్పాటు చేసిన కమిటీలలో తనను సభ్యుడిగా నియమించడం గర్వకారణమని, ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలిపారు.

# గన్నేరువరంలో బాలుడి ఆత్మహత్య

## - బెదిరింపులే కారణమని ఫిర్యాదు - కేసు నమోదు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం గ్రామానికి చెందిన రంగనవేణి వేణు (15), తండ్రి రాజేశం, ఈ నెల 2వ తేదీన తన ఇంటి వద్ద పురుగుల మందు తాగిన ఘటనలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఘటన అనంతరం బాలుడిని వెంటనే సరోజా హాస్పిటల్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనకు బోయిని సాయికుమార్, అతని తండ్రి బోయిని చంద్రయ్య బెదిరింపులే కారణమని మృతుడి తండ్రి రాజేశం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. వారి బెదిరింపుల వల్లే తన కుమారుడు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గన్నేరువరం ఎస్సై తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ ఆత్మహత్యాయత్నం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ పొన్నగంటి సారంగం బుధవారం రాత్రి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. రాత్రి 12 గంటల ప్రాంతంలో వ్యవసాయ బావి వద్ద గడ్డి మందు తాగాడు ఇది గుర్తించిన కుటుంబ సభ్యులు అతన్ని హుటాహుటిన హన్మకొండ లోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. బిఆర్ఎస్ కౌన్సిలర్గా గెలిచిన సారంగపాణి ప్రస్తుతం కాంగ్రెస్లో కొనసాగుతున్నాడు కాగా ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ చర్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు బంధువులు తెలిపారు.

# సైబర్ మోసాలపై నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## - గంగాధర ఎస్సై వంశీకృష్ణ

**సూర్య గంగాధర**



సైబర్ మోసాలపై, నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.గంగాధర మండలం మధురానగర్ గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో గురువారం "సైబర్ క ఫుల్ స్టాప్ " అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా రక్షణ – పిల్లల సంరక్షణ అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డేటింగ్ యాప్‌లు సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ మోసాలు,పిల్లలపై లైంగిక వేధింపులు సంబంధిత సైబర్ మోసాలు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారం రక్షణ, అనుమానాస్పద సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినులతో సైబర్ సెక్యూరిటీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరకు మహర్దశ

**మేడారం జాతర చరిత్రలో ప్రతి ఒక్కరికి తెలిసేలా.. వన దేవతల గద్దెలు, జంపన్న వాగు ఆధునీకరణ పనులు తరతరాలు నిలిచేలా ప్రజా ప్రభుత్వం సిద్ధం చేయిస్తున్నది. ఆసియా ఖండం లోనే అతి పెద్ద ఆదివాసీ జాతరగా పేర్కొనబడిన "సమ్మక్క ఉ సారలమ్మ మేడారం మహా జాతర" ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ పౌర్ణమి రోజులలో జరుగుతుంది. దశాబ్దాల కాలం నుండి బుధ, గురు, శుక్ర, శని వారాలలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నా ఆచారం. ఈ మహా జాతర ను "తెలంగాణా కుంభమేళా" గా పేర్కొంటారు. ఈ జాతరకు లక్షలాది మంది తరలివస్తారు. కోరిక కోర్కెలు తీర్చే అమ్మవార్లకు ఘనమైన పూజలు చేస్తారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే జాతరకు ఈ సారి మేడారం పున:నిర్మాణం పనుల వలన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.**

## - ఘన కీర్తి

తెలుగు జాతి చరిత్రలో కాకతీయ సామ్రాజాన్ని స్వర్ణ యుగంగాను, మహోజ్వల ఘట్టంగాను పేర్కొంటారు. చరిత్ర పరిశీలిస్తే కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఓరుగల్లు ను రాజధానిగా చేసుకొని పరిపాలించిన కాలంలో ఆదివాసీలు తమ స్వేచ్ఛ, స్వాతంత్యల కొరకు పోరాటం చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆదివాసీ హక్కులను కాపాడిన వీరవనితలుగా సమ్మక్క ఉ సారలమ్మలు చరిత్రలో ప్రసిద్ధిపొందారు. వారి బలిదానాలనే నేడు "మేడారం మహా జాతరగా" నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## - గతంలో చూసిన మేడారానికి.. ప్రస్తుతానికి ఎంతో తేడా

ఎట్లున్న మేడారం ఎట్ల మారింది. నేడు మేడారం స్వరూపం పూర్తిగా మారిపోయింది. నాటి మేడారానికి నేటి మేడారానికి ఎంతో తేడా కనిపిస్తోంది. భక్తులు మెచ్చేలా.. మురిసేలా... రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతర నిర్వహణకు అవసరమైన అభివృద్ధి పనులు భారీ స్థాయిలో చేపట్టారు. ఆదివాసీ పెద్దలు, పూజారుల సంఘం సంపూర్ణ ఆమోదంతోనే మేడారం అభివృద్ధి పునర్నిర్మాణ పనులకు ప్రజా ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. జాతర నిర్వహణకు అవసరమైన వసతుల కల్పన, అభివృద్ధి పనులు అద్భుతంగా చేపడుతోంది. మేడారం సమ్మక్కఉసారలమ్మ మహా జాతరకు విస్తృత ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. మేడారం ధగ ధగా మెరుస్తోంది. ఏర్పాట్లు, అభివృద్ధి పనులను చూసి భక్తులు మురిసిపోతున్నారు. కొత్త సొగబులు.. కాంతులు వారిని కట్టిపడేస్తున్నాయి. గత పాలకులు ప్రతి సారి జాతర వచ్చిందంటే కోట్లాది రూపాయలు వెచ్చించి తాత్కాలికంగా అభివృద్ధి పనులు, వసతులు కల్పించేవారు. ప్రతీ సారి ఇదే జరుగుతుండేది.

## - శాశ్వత నిర్మాణాలు..

వందల ఏళ్లపాటు చెక్కుచెదరకుండా నిలిచేలా గద్దెల శాశ్వత పున: నిర్మాణం పనులు చేపట్టింది. జనవరి ఐదో తేదీ నాటికి పనులన్నీ పూర్తి చేసేందుకు రాత్రింభవళ్లు అధికార యంత్రాంగం శ్రమిస్తోంది. గద్దెల విస్తరణ, ఆలయ ప్రాంగణం చుట్టూ గ్రానైట్ రాతి ప్రాకార నిర్మాణం, స్వాగత తోరణాల ఏర్పాటు పనులు తుది దశలో వేగంగా సాగుతున్నాయి.

## - పిల్లర్లపై సంస్కృతి, ఆచారాలు, చరిత్ర..

మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ ఫిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, చరిత్రను తీర్చిదిద్దారు. మార్బుల్ శిలలతో గద్దెలూ జంపన్నవాగు సుందరీకరణ, డ్రైనేజీ వ్యవస్థలు, ఫ్లడ్ మేనేజ్‌మెంట్, 60 అడుగుల నుంచి నాలుగు లైన్లకు రోడ్ల విస్తరణ, క్యూ లైన్లు, సత్రాలు, వాచ్ టవర్లు, గ్రీనరీ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మరోవైపు జాతర సజావుగా సాగేందుకు మహా కుంభమేళాలో భాగస్వాములైన నిపుణుల బృందం మేడారానికి చేరుకుని.. జాతర జరిగే ప్రాంతం, అక్కడికి దారి తీసే మార్గాలు, జాతర రద్దీ ఉండే ఉప ఆలయాలను సందర్శించి.. అధికారులకు తగిన సూచనలు..సలహాలు చేసింది. ఈసారి జాతరకొచ్చే భక్తులకు పార్కింగ్ సమస్య తలెత్తకుండా గద్దెల సమీపంలోనే ఏకకాలంలో వేల వాహనాల పార్కింగ్‌కు అధికారులు చర్యలు చేపట్టారు. ఆ నాలుగు రోజులూ డ్రోన్‌షో ప్రత్యేక ఆకర్షణ కానున్నది. ఎక్కడ నిర్వహించాలో



త్వరలో నిర్ణయం తీసుకుంటారు. జాతరపై సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు డాక్యుమెంటరీ కూడా రూపొందిస్తున్నారు.

## - మేడారం సమగ్రాభివృద్ధికి 251 కోట్ల రూపాయల మంజూరు..

మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం రూ. 251 కోట్లతో మేడారం సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. గద్దెల విస్తరణకే రూ. 101 కోట్లు కేటాయించింది. 4,000 టన్నుల గ్రానైట్‌తో గద్దెల ప్రాంగణ నిర్మాణ పనులు చేపట్టారు. 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన 7,000కి పైగా శిల్పాలు, 930 ఏళ్ల కోయల తాళపత్ర గ్రంథల ఆధారంగా శిల్ప రూపకల్పన చేశారు. 46 స్తంభాలతో 271 చ.మీ విస్తీర్ణంలో ప్రాకారం, 8 స్తంభాలతో వృత్తాకార గద్దె నిర్మాణం చేపట్టారు. 40 అడుగుల వెడల్పుతో 3 స్వాగత తోరణాలు, 30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలు, 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. ప్రస్తుతం ఉన్న చెట్లను తొలగించకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. బండారి, మర్రి, వెదురు, వేప, ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షలు ఇక్కడ ఉన్నాయి. 140 రకాల ఆయుర్వేద మొక్కల నాటనున్నారు. పూజారుల సంఘం ఆమోదంతోనే అన్ని పనులు జరుగుతున్నాయి. మేడారం నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా



చేపడుతున్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం నిర్మిస్తున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నారు. శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేశారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా చెక్కించారు. ఇందుకోసం తెలుపు రంగు రాళ్లను ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు తరలించి శిల్పులతో చెక్కించాక మేడారానికి తీసుకొచ్చారు.

## - భావి తరాలకు తెలిసేలా... శిలలపై తల్లుల చరిత్ర..

మేడారంలో కోయల ఆచార సంప్రదాయాలకు తగ్గట్టుగా సర్కారు పనులు చేపడుతూ.. సమ్మక్క సారక్క తల్లుల చరిత్ర అందరికీ తెలిసేలా శిలలపై చెక్కించారు. కోయల వద్ద దొరికిన 930 ఏండ్ల నాటి తాళపత్ర గ్రంథల ఆధారంగా చెక్కించిన శిల్పాలు, చిహ్నాలు. ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క, సారక్క పగిడిద్దరాజు, గోవిందరాజు, కోయల ఇష్టదైవాలకు ప్రతిరూపంగా భావించే పులి, జింక, దుప్పి, పావురం, ఏనుగు, నెమలి, మొసలి, పశుపక్ష్యదులతో పాటు కోయల జీవనశైలికి, ఆచార సంప్రదాయాలకు, గొట్టుగోత్రాలకు ప్రతిరూపంగా భావించే సూర్యచంద్రులు, త్రిశూలం, నెలవంక, బండి చక్రాలు, అడ్డ, నిలువు గీతలకు స్తంభాలపై చోటు దక్కింది. అలాగే సమ్మక్క- సారలమ్మ వంశస్తులైన దాదాపు 250 కోయల ఇంటి పేర్లు, వారి మూలాలను శిలలపై చెక్కడం ద్వారా వాళ్ల చరిత్రను భావితరాలు తెలుసుకునే అవకాశం దక్కుతుంది. అందు కోసమే ప్రత్యేకంగా కోయల ఇంటి పేర్లు, వారి మూలాలను శిలలపై చెక్కించేందుకు ప్రాధాన్యమిచ్చారు. గద్దెల ముందు తెల్లని గ్రానైట్ స్తంభాలతో ఏర్పాటు చేస్తున్న ప్రధాన ద్వారం, ఆయా శిలలపై సమ్మక్క ఉ సారలమ్మ పూర్వీకులతో పాటు, కోయల జీవనశైలిని



తెలిపేలా చెక్కిన ఏడు వేల బొమ్మలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. 50 ఫీట్ల వెడల్పుతో ఉన్న ఈ ప్రధాన ద్వా రానికి 25 ఫీట్ల ఎత్తు, 5 ఫీట్ల వెడల్పుతో రెండువైపులా రెండేసి నిలువు స్తంభాలు, వాటిపై 80 పీట్ల పొడవైన అడ్డు స్తంభం, దానిమీద 60 ఫీట్ల పొడువైన మరో అడ్డు స్తంభం ఆకట్టుకుంటున్నాయి. వీటితో పాటు గద్దెల చుట్టూ 25 ఫీట్ల ఎత్తు, 5 ఫీట్ల వెడల్పుతో 8 స్తంభాలు నిలుపుతున్నారు. వీటిపై సమ్మక్క- సారలమ్మ తో పాటు 3,4,5,6,7 గొట్టుగోత్రాలను బొమ్మలుగా చెక్కారు. గద్దెల చుట్టూ బయటి వైపు శిలలపై ఆదివాసీల జీవన విధానం, వారి దేవతల బొమ్మలు, ఇంకా 750 కోయ ఇంటి పేర్లకు సంబంధించిన జీవన చిత్రాలను గీశారు. వీటిని చెక్కేందుకు ఏపీలోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో దాదాపు 450 మంది కళాకారులు నెలల తరబడి రేయింబవళ్లు శ్రమించారు. ఇంతటీ మహాద్భుతంగా మేడారం జాతర నిర్వహణకు ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టడం రికార్డే..

## సాక్ష్యత్కరించిన సీఎం హామీ..
## నాడు మాట ఇచ్చి.. నేడు నిజం చేసి..

గతంలో పీసీసీ అధ్యక్షడిగా వ్యవహరించిన సమయంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. ఆ సమయంలో ప్రజలు, ఆదివాసీలు మేడారంలో అభివృద్ధి పనులు , పునర్నిర్మాణ పనులు చేపట్టాలనీ, జాతరకు అన్ని హంగులు కల్పించాలని కోరారు. తాము అధికారంలోకి రాగానే తప్పకుండా మేడారంలో పునర్నిర్మాణ పనులు చేసి తీరుతామని నాడు రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేడు మేడారం అభివృద్ధికి నడుం బిగించారు. ఇచ్చిన మాటను నేడు నిలుపుకుంటున్నారు. మేడారం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో నిత్యం మేడారంలో జరిగే పనులపై సమీక్ష నిర్వహిస్తూ మంత్రులు, అధికారులకు సూచనలు చేస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. జనవరి 5 లోగా చివరిలోగా పనులు పూర్తి చేసేలా అధికార యంత్రాంగాన్ని పురమాయిస్తున్నారు. మేడారం మహా జాతరను దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా కనులపండువగా నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. మేడారం ఆలయంలో పున:నిర్మాణం పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ నిత్యం పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తున్నారు.

## - మేడారం మహా జాతర ప్రత్యేకత

మన దేశంలో లెక్కలేనన్ని జాతర్లు ఉన్నప్పటికిని మేడారం జాతర ప్రత్యేకతనే వేరు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ ఉత్సవంను తిలకించేందుకు ఎందరో భక్తులు ఎదరు చూస్తూ ఉంటారు. 2026 జనవరి 28వ తేదీ బుధవారం సారలమ్మ రాకతో మేడారం మహా జాతర ప్రారంభమవుతుంది. 29న గురువారం సమ్మక్క దేవత గద్దెకు రావడం, 30న శుక్రవారం భక్తులు మొక్కులు సమర్పించుకోవడం, 31వ తేదీ దేవతల వనప్రవేశంతో జాతర ముగియనుంది. సమ్మక్క ఉ సారలమ్మలను దర్శించుకునేందుకు దేశనలు మూలల నుంచి భక్తులు రావడం ఆనవాయితి. భక్తులను నిరుత్సాహపరచకూడదనే ఉద్దేశ్యంతో పాటు, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ మహా జాతర పనులను పున: నిర్మిస్తుంది. ఈ జాతర నిస్సందేహంగా ఆధ్యత్మిక శోభాయాత్ర .



వ్యాసకర్త
జి. లక్ష్మణ్ కుమార్,
అసిస్టెంట్ డైరెక్టర్
సమాచార, పౌర సంబంధాల శాఖ
కరీంనగర్ జిల్లా
ఫోన్ నెం. 9676647807.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో నెలలో 100 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - సిరిసిల్ల 8 వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.వార్డ్ లోని బదుగు లక్ష్మ, బదుగు బాబు సునీత, కత్తెర లక్ష్మ, బదుగు ప్రియాంక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా ఇంచార్జి కలెక్టర్ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారు? ప్రభుత్వ సహాయం అందుతుందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 808 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, వాటిలో 554 ఇండ్లకు ముగ్గు పోశారని, 461 ఇండ్లు బేస్ మెంట్



లెవెల్, 326 గోడల లెవెల్ లో, 250 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇండ్లలో ఈ నెలలో 100 పూర్తి చేసి, గృహ ప్రవేశానిక్ సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, నూతన గృహ ప్రవేశానికి తాను హాజరు అవుతానని తెలిపారు. మున్సిపల్, హౌసింగ్, వార్డ్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని నిత్యం పరిశీలించాలని సూచించారు. లబ్ధిదారులకు ఇటుకలు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు.పరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన, నిబంధనల పాటింపుతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

**- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం - ప్రమాద రహిత జిల్లాగా కరీంనగర్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యం**

**- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్**

**- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**సూర్య తిమ్మాపూర్**

రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతాయుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం – 2026' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు పోలీసు శాఖ తరపున ఒక 'బహుముఖ వ్యూహాన్ని' అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి వెళ్లే ప్రధాన మార్గాల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని, అక్కడ ప్రత్యేక నిఘా, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్ (Arrive Alive) కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని సీపీ



తెలిపారు. వాహనదారులు తమ పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని అలవరచుకోవాలని, ఇది ప్రమాదాల నుండి రక్షించే తారకమంత్రం వంటిదని ఆయన పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి కారణాలే ప్రధానంగా మరణాలకు దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.?ఇదే వేదికపై సీపీ గౌష్ ఆలం పెరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అత్యాశ, భయం, అవగాహనా లేకపోవడం వలన అనేక సైబర్, ఫైనాన్సియల్ ఫ్రాడ్ లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ యోధులుగా మారి తమను తాము కాపాడుకోవాలని కోరారు.ఫిషింగ్ లింకులు, నకిలీ ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు, లోన్ యాప్‌ల వేధింపులు, సోషల్ మీడియా మార్ఫింగ్ ఫోటోల పట్ల జాగ్రత్తగా ఉండాలి. బలమైన పాస్‌వర్డ్లు వాడాలి. అపరిచితులకు ఓటీపీ లేదా పాస్‌వర్డ్లు చెప్పకూడదు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదు. సాఫ్ట్‌వేర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలి అని తెలిపారు.ఒకవేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారిన పడితే, ఆందోళన చెందకుండా వెంటనే ఈ క్రింది చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు:

**- వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేయాలి.**

www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి.?బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేయించి, ఆధారాలను (స్క్రీన్ షాట్లు) భద్రపరుచుకోవాలి అని తెలిపారు.?ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ , ఏసీపీ లు విజయకుమార్, రమేష్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ లతో పాటు పోలీస్ అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తో సాకారమైంది

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం కోనరావుపేట మండలం బావుసాయిపేటలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పేద ప్రజల సంక్షమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని పొంది త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,



సర్పంచ్ లక్ష్మరెడ్డి,నాయకులు నందుగౌడ్, ఎక్కల్దేవి శ్రీనివాస్,దేవదాసు,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ నుండి కింద పడిపోయి వ్యక్తి మృతి ..

**సూర్య బోయినపల్లి..**

మండలం మాన్వాడ గ్రామానికి చెందిన బత్తిని దేవయ్య తన ట్రాక్టర్‌లో మానేరు కాల్వ వద్ద ఇసుక లోడ్ చేసుకొని డ్రైవర్ వేణుతో కలిసి వెంకట్రావుపల్లి గ్రామం వైపు వెళ్తుండగా డ్రైవర్ వేణు అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడుపుతూ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో డ్రైవర్ పక్కన కూర్చున్న బత్తిని దేవయ్య ట్రాక్టర్ నుండి కింద పడిపోయి అతని మీద నుంచి ట్రాక్టర్ టైర్ వెళ్లడం వలన అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతుని భార్య బత్తిని పుష్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## బెహరాన్ లో పోతుగల్ వాసి మృతి

**సూర్య ముస్తాబాద్**



బతుకుదెరువు 6 సంవత్సరాల నుంచి బెహరాన్ దేశానికి వెళ్తు, వస్తున్న వ్యక్తి గురువారం అక్కడే మరణించాడు.ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు (35) అనే వ్యక్తి అప్పుల బాధతో ఇబ్బంది పడుతు బెహరన్ వెళ్లి ఓ కంపెనీలో పని చేస్తున్నాడు.గురువారం రోజున ఉదయం బాత్రూంలో చనిపోయినట్టు కంపెనీకి చెందిన అధికారి తన కుటుంబ సభ్యులకు తెలియజేశారు.వృత్తినికి భార్య స్వప్న(41) ఇద్దరు కొడుకులు ప్రణయ్(18), సందీప్(12)లు ఉన్నారు.ప్రభుత్వ పరంగా మృతదేహాన్ని వీలైనంత తొందరగా తీసుకొచ్చేలా,కుటుంబాన్ని ఆదుకునేలా చూడాలని నూతన సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాసుని,ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోట ధర్మేందర్ని కోరారు.

## వృద్ధురాలి మెడలో నుండి రెండు తులాల చైన్ స్నాచింగ్...

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు కుంట మల్లమ్మ మెడలో నుండి రెండు తులాల బంగారు పుస్తెలతాడును గుర్తు తెలియని ఇద్దరు



దొంగలు బైక్ పై వచ్చి దొంగిలించిన చేసిన ఘటన గురువారం కలకలం రేపింది. మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే దొంగల భయంతో జగ్గుతున్నారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో మండలం లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలు దగ్గర వివరాలను సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రమాదంలో 'వేప' ప్రాణం

**- శిలీంద్రాల దాడితో ఎండిపోతున్న చెట్లు**

**సూర్య, వీణవంక:**

మానవాళికి సహజ సిద్ధమైన రోగనిరోధక శక్తిని ప్రసాదించే వేప చెట్లు ప్రస్తుతం ముప్పులో ఉన్నాయి. పలు మండలాలు, గ్రామాల్లోని ప్రధాన రహదారుల వెంట ఉన్న వేప చెట్లు అంతుచిక్కని వ్యాధితో ఎండిపోతూ, కుళ్ళిపోతున్నాయి. వాతావరణ మార్పులు, శిలీంద్రాలు, పురుగుల దాడి కారణంగా ఆకులు పూర్తిగా రాలిపోయి చెట్లు కళావిహీనంగా మారుతున్నాయి. ?ఈ పరిస్థితిపై కెవికె శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కొంత కాలంగా కురిసిన భారీ వర్షాల వల్ల వాతావరణంలో తేమ పెరిగి, శిలీంద్రాల వ్యాప్తికి కారణమైంది. దీని వల్ల వేప చెట్లకు 'డైబ్యాక్' వంటి వ్యాధులు సోకి చెదలు పడుతున్నాయి. ఎండిపోతున్న వేప చెట్లను కాపాడుకోవడానికి మార్కెట్ లో లభించే కార్బన్డజైమ్, మ్యాన్కోజెబ్ వంటి శిలీంద్ర నాశక మందులను వాడాలని, వీటిని నీటిలో కలిపి చెట్లపై పిచికారీ చేయడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చని అన్నారు. మొక్కలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజల జీవన విధానం సమతుల్యంగా ఉంటుందని, ప్రకృతి ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అప్రమత్తమై తమ చుట్టుపక్కల ఉన్న వేప చెట్ల సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. మొక్కల సంరక్షణ విషయంలో అశ్రద్ధ వహిస్తే భవిష్యత్తులో తీవ్రమైన పర్యావరణ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఎరువుల పంపిణీలో ఇబ్బందులు రావద్దు

## - జిల్లాలో కొరత లేదు - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలనకు జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు

## - హాజరైన ఎస్పీ మహేష్ బి.గీతే - ఎరువుల పంపిణీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో ఎరువుల కొరత లేదని, పంపిణీలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలన, జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గురువారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ,జిల్లాలో మొత్తం 1,87,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు అవుతున్నాయని, దానికి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని తెలిపారు. ఇప్పటిదాకా 13 వేల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని వెల్లడించారు. ఇంకా రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా ఇబ్బందులు రాకుండా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల పార్కులో నిల్వ చేశామని వెల్లడించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు తెప్పిస్తున్నామని వివరించారు. పీ ఏ సీ ఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లు ఈపాస్ యంత్రాల



ద్వారానే ఎరువులు విక్రయించాలని, రిజిస్టర్లలో పట్టాదారు పాసుపుస్తకం రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. పీఏసీఎస్ ల వద్ద రైతుల కోసం షామియానా ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు.

**- టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలి**

జిల్లాలో ఎరువుల పంపిణీ, నిలువలు తదితర అంశాలను టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మండల, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా స్థాయి టీమ్ లో కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, డి ఆర్ డి ఓ, మార్క్ ఫెడ్ డిఎం తదితరులు ఉంటారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అలాగే మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీమ్ లో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ ఓ ఉంటారని వెల్లడించారు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం తమ పరిధిలోని రెండు షాపులను రోజూ తనిఖీ చేయాలని సూచించారు. ఆయా షాపులలో ఉదయం స్టాక్ నిలువలు, రాత్రి స్టాక్ నిలువల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ప్రస్తుతం రిజిస్టర్ లో స్టాక్ నిలువలు దుకాణంలో నిలువలు పరిశీలించాలని ఆదేశించారు. ఏమైనా తేడాలు ఉంటే మండల వ్యవసాయ అధికారి ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎరువుల దుకాణాల వద్ద రద్దీని నియంత్రించాలని, ఎరువుల కొరత ఉందని చేసే అసత్య ప్రచారాలను నియంత్రించాలని సూచించారు.ఎరువులు వ్యవసాయానికి వినియోగించేలా చూడాలని, పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు వాడకుండా పర్యవేక్షంచాలని టాస్క్ ఫోర్స్ టీంలకు ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. అనవసర ఆందోళనలు, అసత్య ప్రచారాలు చేసే వారిపై దృష్టి సారించాలని ఆదేశించారు. సరైన లైసెన్స్ లేకుండా ఎరువుల విక్రయాలు, నకిలీ యూరియా విక్రయాల పై దృష్టి సారించాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

## - ప్రత్యేక సిలబస్, నాణ్యమైన విద్య - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య తిమ్మాపూర్**

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 33 ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించామని తెలిపారు. నైపుణ్యం గల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనను అందిస్తారని అన్నారు. ప్రత్యేక సెలబస్ ద్వారా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే పూర్వ



ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత, నాణ్యమైన విద్య అందుతోందని యూనిఫాం, పుస్తకాలు వంటివి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ఉచితంగా షూ అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ ప్రైమరీ స్కూళ్లలో పిల్లల నమోదు, హాజరు పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.

**- మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శన**

పర్లపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మూడవ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. రోజు చదవడం, రాయడం తప్పనిసరిగా అలవర్చుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు పాఠాన్ని చెప్పడమే కాకుండా విషయాన్ని అర్థం చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. బుధవారం బోధనను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సూరం స్వప్న, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. ఆశ్రమ పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. డైనింగ్ హాల్, కంప్యూటర్ గది, హాస్టల్ తదితర వసతులను పరిశీలించారు. విద్యార్థులు ఏ యే రంగాల్లో ఉత్సాహంగా ఉన్నారో వాటిలో శిక్షణ ఇప్పించేందుకు ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. సంగీతం, గానంలో మరింతగా శిక్షణ ఇవ్వాలని మ్యూజిక్ టీచర్ కు సూచించారు. పెయింటింగ్స్, అల్లికలు వంటి కళల్లో రాణిస్తున్న వారికి వివిధ సదుపాయాలు కల్పించాలని, అవసరమైన మెటీరియల్ సమకూర్చాలని అన్నారు. బధిర విద్యార్థులు సైతం విభిన్న రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్, కంప్యూటర్ రంగంలో శిక్షణ



ఇస్తున్నామని అన్నారు. ఇందుకోసం ఒకేషనల్ టీచర్లను కేటాయించామని తెలిపారు. ఈ రకమైన శిక్షణల వల్ల వారు భవిష్యత్తులో విభిన్న రంగాల్లో స్థిరపడతారని, మార్కెటింగ్ పై కూడా అవగాహన వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, ప్రిన్సిపాల్ భాస్కర్, సంగీత ఉపాధ్యాయుని సరళ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు, ట్రాక్టర్ సీజ్

## - గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు విద్యార్థుల బైండోవర్

**సూర్య కరీంనగర్ క్రైమ్**



కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే మారుతి నగర్, కరీంనగర్ కు చెందిన సయ్యద్ నవాబ్ తండ్రి ఇమాం అనునతడు ఎటువంటి అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తన ట్రాక్టర్ నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు నిందితుడి పై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. ఇటీవల గంజాయి విక్రయించబోయి పట్టుబడిన ముగ్గురు బీటెక్ విద్యార్థులను కరీంనగర్ రూరల్ తహసిల్దార్ ముందు లక్ష రూపాయల పూచీకతుపై బైండోవర్ చేయడమైనది అని,ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అట్టి నిందితులపై రౌడీ, సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డివాచ్చరించారు.

# ఇంకుడు గుంతలు పూడ్చాలని తహసిల్దార్ కు వినతి..

**.సూర్య బోయినపల్లి..**



మండలం విలాసాగర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఉన్న ప్రమాదకరమైన ఇంకుడు గుంతలను తక్షణమే పూడ్చాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగుల ప్రశాంత్ కుమార్, విలాసాగర్ గ్రామ వార్డు సభ్యుడు దమ్మ వెంకటరమణ ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి పత్రం అందజేత.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలు ఉండటం వల్ల విద్యార్థుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు,గతంలో ఇదే గుంతలో ఒక విద్యార్థి పడిపోవడంతో తీవ్ర గాయాలు కావడం కూడా జరిగిందని గుర్తు చేశారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా వెంటనే ఇంకుడు గుంతలను పూడ్చి పాఠశాల ఆవరణను సురక్షతంగా మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన తహశీల్దార్ సమస్యపై సానుకూలంగా స్పందించి,తక్షణమే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎంపిడివో ను కలిసిన గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం గురువారం వీణవంక మండల ఎంపిడివో మెరుగు శ్రీధర్ ని గ్రామ సర్పంచ్ మహాకాళ ఉమా శ్యాం సుందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తాటికొండ శశి కుమార్, ఉప సర్పంచ్ పార్లపల్లి బొందయ్య, వార్డ్ నెంబర్ పార్లపెల్లి తిరుపతి, కర్నే తిరుపతి, పులి ప్రకాష్, మహేష్, అశోక్, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ గౌడ్ చెప్పాలా లు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు గ్రామ సర్పంచ్ ట్రస్ట్

**సూర్య గంగాధర**

గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో ఉచిత అంత్యక్రియల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామ సర్పంచ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినట్లు సర్పంచ్ దాసరి శంకరయ్య తెలిపారు. గ్రామంలో గంగాధర భూలక్ష్మ(85) భర్త లచ్చయ్య అనే వృద్ధురాలు మరణించగా ఆమె అంత్యక్రియలకు అగు ఖర్చు మొత్తం సర్పంచ్ దాసరి శంకరయ్య ట్రస్ట్ ద్వారా నిర్వహించిన్నట్లు తెలిపారు. గ్రామంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ట్రస్ట్ ద్వారా ఉచిత అంత్యక్రియలతో పాటు ఆరోజు వచ్చినవారికి అన్నదానం చేస్తున్నారు.ఈ కార్యక్రమం ఆధ్వర్యంలో సంస్కారాల కైనా ఖర్చు మొత్తాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు.ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం మానవత ధర్మంగా తాను భావించి ఈ ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి నిర్వహించడం గ్రామప్రజల సహకారంతో జరుగుతుందని గ్రామ సర్పంచి తెలియజేశారు.



# టికెట్లు ఎవరికి ఇచ్చిన ఐక్యతతోపార్టీ అభ్యర్థిని గెలిపించాలి.

## - నగర మాజీ మేయర్ సునీల్ రావు.

**సూర్య రామడుగు**

కరీంనగర్ పట్టణం రేకుర్తి బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పశ్చిమ జోన్ 12 డివిజన్ ల నుండి పోటీ చేస్తున్న ఆశావాహుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ సునీల్ రావు అసెంబ్లీ కరీంనగర్ దుబ్బాల శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరంమాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ ఆశావాహుల బీజేపీ పార్టీలో ఎవరికి అవకాశం వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఐక్యతతో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. మోడీ మంజూరు చేసిన 450 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణం అభివృద్ధి జరిగిందని కరీంనగర్



కార్పొరేషన్ బిజెపి పార్టీని గెలిపిస్తే బండి సంజయ్ నిధులు తీసుకొచ్చి పట్టణాన్ని సుందరీకంఇగా అభివృద్ధి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తో కరీంనగర్ పట్టణంలో ఏం అభివృద్ధి జరగలేదని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ కార్పొరేషన్ కి నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలలో విఫలమైందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటి వరకు లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్న వారికి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి అధ్యక్షులు నరహరి లక్ష్మరెడ్డి మాజీ కార్పొరేటర్ పెద్దపెల్లి జితేందర్ కొండపల్లి సతీష్ రాగి సత్యనారాయణ ఎన్నెం ప్రకాష్, వాసు సుధాకర్ పటేల్ సిద్ధి సంపత్ సంకిటి శ్రీనివాస్ రెడ్డి, నేలకొండ ప్రసన్నారెడ్డి వరాల దేవేందర్, విష్ణు ప్రసాద్ రావు, గోదారి నరేష్, పర్వతం మల్లేశం, పోతు జగదీష్, ఎలుకపల్లి రమేష్, ఉప్పరపల్లి శ్రీనివాస్, కొంగల రాజిరెడ్డి, రొంటాల కేశవరెడ్డి, మొగిలి రాధిక, దయ్యాల మల్లేశం, రవి గోపాల్, మామిడి రమేష్, గంట నరసింహారెడ్డి, నాంపల్లి శంకర్, కోర్టు బాలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన గాలిపటాలు, రంగోలి పోటీలు అలరించాయి. కళాశాల ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరై మైదానంలో ఏర్పాటు చేసిన పొయ్యిపై పాలను పొంగించి పోటీలను ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ స్వయంగా కైట్ ను ఎగురేసి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో గాలిపటాలను ఎగురేశారు. రంగవల్లుల పోటీల్లో విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై వేసిన రంగు రంగుల ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జనవరి 26న బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేకలకు,గొర్రెలకు తట్టు నివారణ వాక్సినేషన్ ;

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెల మేకలకు వ్యాక్సిన్ పోచమ్మ తట్టు నివారణ కోసం వ్యాక్సినేషన్ టీకాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పశు వర్ధక శాఖ జెడి డాక్టర్ లింగారెడ్డి ఏడి డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. మండల పశువైద్యాధికారి రామకృష్ణ వి ఎల్ వో శ్రీనివాసరెడ్డి జేవివో అభిషేక్ రెడ్డి ఎల్ ఎస్ ఏ సర్దార్ నాగేందర్ సింగ్ ఓఎస్ లు పరశురాం ఆంజనేయులు, కవిత పాల్గొన్నారు .కొత్తపల్లి ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అడక్ కమిటీ ప్రమోటర్ కురుమరత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమ గొర్రెలకు మేకలకు తల్లి పోచమ్మ తట్టు నివారణ వ్యాక్సినేషన్ టీకాలు ప్రారంభించారు కురుమ రత్న చిగుర్ల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ జిల్లాలో గొర్రెలకు మేకలకు సకాలంలో మందులు టీకాలు వేయించి వాటికి రోగ నివారణ చర్యలు చేపట్టాలి. గొర్రెల పెంపకం దారులు సరియగు సమయంలో గొర్రెలకు టీకాలు వ్యాక్సి న్ నట్టల మందు బ్లూ టంగు కాలుకుంటుట వీటన్నిటికీ సరి అయిన సమయంలో గొర్రెలకు మందులు ఇచ్చి మంద ఎదుగుదలకు కృషి చేయాలని గొర్రెల పెంపకం దారులు అభివృద్ధి చెందాలని కోరారు.

## కేశవపట్నంలో పోలీసుల ఆధ్వర్యంలో లైసెన్స్ మేళా

**సూర్య, శంకరపట్నం**




శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నంలో రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం లైసెన్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ లైసెన్స్ లేని వాహనదారులు పోలీస్ స్టేషన్ను సంప్రదించి డ్రైవింగ్ లైసెన్స్కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు టెన్త్ మెమో, పాన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. ప్రతి వాహనదారు లైసెన్స్ పొందడంతో పాటు రోడ్డు భద్రత నియమాలను కట్టుదిట్టంగా పాటించాలని పోలీసులు సూచించారు.

## ఓటమితో కుంగిపోయేది లేదు.... ప్రజాసేవ లో ఏమాత్రం తగ్గేది లేదు

**- మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఓటమితో కుంగిపోయేది లేదు.... ప్రజాసేవ లో ఏమాత్రం తగ్గేది లేదని పన్నూరు మాజీ సర్పంచ్ అల్లం పద్మతిరుపతి అన్నారు. పన్నూర్ గ్రామపంచాయతీ లో మేము చేసిన అభివృద్ధి పనులు గుర్తించి మాకు ఓటు వేసిన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గెలుపోటములు సహజం ఓటమితో కుంగిపోకుండా ఉంటూ ప్రజా సేవలో నే అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఉంటామని తెలియచేసారు. మమ్మల్ని నమ్ముకొని మా వెంట నడిచిన వారు అధైర్య పడవద్దు మీకు ఏ కష్టం వచ్చినా మీ వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. అనేక అభివృద్ధి పనులు చేశామని, ప్రధానమైనవి గ్రామ పంచాయతీ బిల్డింగ్, మినరల్ వాటర్ సప్లై షెడ్, గ్రంథలయం షెడ్, అందరి ఇంటి ముందు సిసి రోడ్లు, ఎక్కడ మురుగు నీరు ఆగకుండా చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు, గ్రామం లో చీకటిగా ఉందని, కొత్త సెంట్రల్ లైటింగ్, గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్దకు రోడ్డు ఏర్పాటు, గ్రామంలో స్మశాన వాటిక, శివరాం నగర్ లో రింగు రోడ్డు, కొత్త కరెంట్ లైన్లు, ఏ గ్రామం లో లేని 20 ఫీట్ల వెడల్పు రోడ్డు నిర్మాణం, నడవడానికి కూడా వీలు లేని చిన్న గల్లిలను వెడల్పు చేసి రోడ్డు , గడిచిన 5 సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన మాకు ఎందుకు ఓటు వేయలేక పోయారో ఒక సారి ఆలోచించాలని ఓటర్లను కోరారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి కానీ గ్రామ అభివృద్ధి చేసిన వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి.పర్శారాములు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి.పర్శారాములు అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం రోజున జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి డిఎల్ఎస్ఎ పి.లక్ష్మణాచారి సమన్వయంతో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు సురక్ష అభియాన్‌ఉ2026 పైన సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ చౌరస్తాలో జిల్లా రవాణా శాఖ,ట్రాఫిక్ పోలీసులతో సంయుక్తంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ ఎల్ ఈడిసిఎస్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపకూడదని,రోడ్డు ప్రమాదాల ద్వారా అమూల్యమైన ప్రాణ నష్టం జరగకుండా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్,సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాస రావు,ఆర్టీఏ సభ్యులు సంగీతం శ్రీనాథ్,ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్,లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్,న్యాయవాదులు ఆడెపు వేణు,కడగండ్ల తిరుపతి,రాగుల కరుణాకర్ లు పాల్గొన్నారు.




## వ్యక్తిపై దాడి చేసిన ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ రుత్విక్ సాయి..

**- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు**

**సూర్య బోయినపల్లి..**



మండలము దేశాయిపల్లి శివారులో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు గండి శ్రీధర్ అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన సావనపెల్లి శశి ప్రీతమ్ పై కత్తితో దాడి చేయగా, అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటనపై బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు బోయిన్పల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.ఇట్టి ఘటన పై వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ , ఎస్ఐ ఎన్. రమకాంత్ ఉన్నారు. కేసు సంబంధించి విచారణ కొనసాగుతున్నది తెలిపారు.

## బీసీ ల సమగ్ర అభివృద్ధికి బిసి సబ్ ప్లాన్ అమలు చేయాలి.

**సూర్య సారంగపూర్**



బీసీల సమగ్ర అభివృద్ధికి బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరుతూ గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వహిదొద్దిన్ కు వినతి పత్రం అందజేశారు. గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ తరహాలో వెనుకబడిన తరగతుల బీసీ సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ అమలు చేసే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి పాపన్న , తెలంగాణ రాజ్యాధికార పార్టీయూత్ జిల్లా అధ్యక్షులు గుడ్ల తిరుపతి ,సారంగాపూర్ మండల్ అధ్యక్షుడు గుడ్ల ప్రకాష్ , ప్రధాన కార్యదర్శి: గోగుల వెంకటేష్ యూత్ అధ్యక్షుడు ఇడగొట్టు భీమయ్య,యూత్ ప్రధాన కార్యదర్శి: మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి లోపు కార్మికులకు యారన్ సబ్సిడీని అందించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల తర్వాత ఇక్కడి నేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చారని, సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్న నేత కార్మికుల యారన్ సబ్సిడీని సంక్రాంతిలోపు అందించాలని లేకుంటే ఉద్యమానికి తెరలేపుతామని భారత రాష్ట్ర సమితి సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్ హెచ్చరించారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు కార్మికులకు ఉపాధి కల్పించే ఆలోచనలు ఏ మాత్రం కనిపించడం లేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నేత కార్మికులను ఆదుకునే దిశగా ఏడు సంవత్సరాల పాటు బతుకమ్మ చీరలు అందించారని తెలిపారు.గత ప్రభుత్వం చెల్లించని బకాయిలు తాము చెల్లిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నా కాంగ్రెస్ వాళ్లు ఇప్పటివరకు బకాయిలు చెల్లించలేదన్నారు.400 కోట్లతో వర్కర్ టు ఓనర్ పథకానికి మంత్రిగా ఉన్న కేటీఆర్ శ్రీకారం చుట్టారని నిర్మాణాలు పూర్తయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు కార్మికులకు అందించకపోగా అట్టి షెడ్లను ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. కార్మికులను పరోక్షంగా ఆదుకునే దిశగా యారన్ సబ్సిడీ అందించగా,రెండు సంవత్సరాల నుండి కార్మికులకు రావాల్సిన యారన్ సబ్సిడీ అందడం లేదని అన్నారు.వెంటనే సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సబ్సిడీ డబ్బులను విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్,నాయకులు ఎండి సత్తార్,దిడ్డి రాజు,గుండ్లపల్లి పూర్ణచందర్,రాపెల్లి దిగంబర్,బింగి ఇజ్జగిరి,గడ్డం భాస్కర్,ఆడిచర్ల సాయి,పోరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు భద్రతపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సమీక్ష సమావేశం

**సూర్య కరీంనగర్ క్రైమ్**

బ్యాంకు శాఖలు, ఏటీఎం కేంద్రాల భద్రతను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు గురువారంనాడు పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకూడదని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) మార్గ్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సంద ర్భంగా సీపీ మాట్లాడుతూ బ్యాంకు ప్రవేశ మార్గాలు, క్యాష్ కౌంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఏటీఎం కేంద్రాల వద్ద హై-క్వాలిటీ సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలి. రికార్డింగ్‌ను కనీసం 30 రోజుల పాటు భద్రపరచడం తప్పనిసరన్నారు. ప్రతి బ్యాంకులో బర్గర్ అలారమ్ వ్యవస్థ ఉండాలని , అత్యవసర



పరిస్థితుల్లో పోలీసులను అప్రమత్తం చేసేందుకు మేనేజర్ క్యాబిన్, క్యాష్ కౌంటర్లలో పానిక్ బట న్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ూపెద్ద మొత్తంలో నగదును తరలించేటప్పుడు పోలీసు లకు సమాచారం అందించాలన్నారు. సాయుధ సెక్యూరిటీ గార్డుల పర్యవేక్షణలో, సురక్షతమైన వాహనాల్లో, రహస్య మార్గాల ద్వారా నగదు తరలింపు జరగేలా చూసుకోవా లన్నారు. ఏటీఎ ంల వద్ద రాత్రి సమయాల్లో సెక్యూరిటీ గార్డులను నియమించాలన్నారు. ఏటీఎంలలో స్కిమ్మింగ్ పరికరాలు లేదా ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించేందుకు నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. ఖాతాదారులు సైబర్ మోసాలకు గురికాకుండా బ్యాంకుల్లో అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలి. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను ఆశ్రయించేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. స్థానిక పోలీస్ అధికారు లతో బ్యాంక్ మేనేజర్లు నిరంతరం సమన్వయం కలిగి ఉండాలన్నారు. సిబ్బందికి ఆకస్మిక దాడులను ఎదుర్కొనేలా మాక్ డ్రిల్స్ (వీశీషిని ఐతీఅశ్రీశ్రీం) నిర్వహించాలని సూచించారు. బ్యాంకు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, బ్యాంక్ యాజమాన్యాలు కూడా అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునిల్ ఏసీపీ వెంకటస్వామి టౌన్ ఇన్స్పెక్టర్లు వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శాతవాహన యూనివర్సిటీ

# 15 గుంటల భూమి కేటాయింపు

**- విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని 15 గుంటల భూమిని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణానికి కేటాయిస్తూ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (కార్యనిర్వాహక మండలి) నిర్ణయం తీసుకున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.?గత ఏడాది డిసెంబర్ 24న జరిగిన 84వ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మల్కాపూర్ జంక్షన్ నుండి చింతకుంట వెళ్లే రహదారిలో, యూనివర్సిటీ వెస్ట్ గేట్ (పడమర ద్వారం) పక్కన ఉన్న స్థలాన్ని ఈ భవన నిర్మాణం కోసం కేటాయించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించి అధికారికంగా 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ణ (చీూజ) ను



కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు అందజేసినట్లు వీసీ వివరించారు. (?భూమి విస్తీర్ణం: 15 గుంటలు. స్థలం: శాతవాహన యూనివర్సిటీ వెస్ట్ గేట్ ఆనుకుని ఉన్న మల్కాపూర్ జంక్షన్ - చింతకుంట రోడ్డు.)ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో, కరీంనగర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణను మరింత మెరుగుపరచడం కొరకు యూనివర్సిటీలో కొత్తపల్లి పోలీసు స్టేషన్ శాశ్వత భవన నిర్మాణం, నిర్వహించడం ప్రజలకు మరింత సేవలందించేందుకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ విజ్ఞప్తి మేరకు, విద్యార్థుల భద్రతను, ఈ ప్రాంతంలో నిరంతర నిఘా అవసరాన్ని గుర్తించి యూనివర్సిటీ ఈ నిర్ణయం తీసుకున్నందుకు వీసీకి, సీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ సోహం సునిల్, శాతవాహన విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, డా. హరికాంత్, కంట్రోలర్ డా. డి.సురేష్ కుమార్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై సాంబమూర్తి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన సర్పంచులకు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన ముగ్గురు సర్పంచులను గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ మండలం రాజపల్లి సర్పంచ్ గా ఎంపికైన గూడూరు మల్లారెడ్డిని, సైదాపూర్ మండలం రాముల పల్లె సర్పంచ్ గా ఎన్నికైన అనుమాండ్ల రామ్ రెడ్డిని, ఎలబోతారం సర్పంచ్ గా ఎంపికైన నమ్మిండ్ల రవీందర్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వాకర్స్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉన్న వీరు ప్రజా ప్రతినిధులుగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. వారు ప్రజాసేవలో మంచి పేరు సాధించి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సామాజికవేత్త వర్ధినేని రవీందర్ రావు, నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు, మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చింత శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట రాజం, పివి జిల్లా సాధన సమితి నాయకులు భీమోజు సదానందం, ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, ధనవర్ష రాజు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కార్యదర్శి ఎండి. మతిన్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, కందాల రమేష్, మాజీ అధ్యక్షులు గోవర్ధన్, పాక సతీష్, సొల్లు సారయ్య, ఉప్పు శ్రీనివాస్ పటేల్, వేల్పుల ప్రభాకర్, సమ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో వైభవంగా ముగ్గుల పోటీలు

**సూర్య తిమ్మాపూర్**

అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ గ్రామ పంచాయతీలోని మహిళలకు ముగ్గుల పోటీలు కన్నుల పండుగగా సాగాయి. గ్రామ సంప్రదాయాలను, కళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి సర్పంచ్ అవుదూర్తి రామ్ కిషన్ రెడ్డి అధ్యక్షత వహించగా, గ్రామపంచాయతీ ప్రాంగణంలో ముగ్గులు రంగురంగుల హరివిల్లును తలపించాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పల్లెటూరి సంస్కృతిని కాపాడుకోవడంలో మహిళల పాత్ర అమోఘమని, ఇలాంటి పోటీలు గ్రామస్తుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని కొనియాడారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాలలో చైర్మెన్ డా. ఈ.ప్రసాదరావు గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మన మూలాలను, సంప్రదాయాలను గౌరవించాలని, ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని సృజనాత్మకత బయటకు వస్తుందని పేర్కొన్నారు.ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ రామ్ కిషన్ రెడ్డి, పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. గ్రామంలో నెలకొన్న ఈ పండుగ వాతావరణం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ వేడుకలో ఉపసర్పంచ్ పోచయ్య, వార్డు మెంబర్లు, మహిళా సంఘాల సీ.ఏ లు,పారమిత స్కూల్ డైరెక్టర్స్ ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్ గ్రామ పెద్దలు, పారమిత స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీదారులను ఉత్సాహపరిచారు.



## పివి జిల్లా ఏర్పాటు చేయాలి

**- అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయనున్న నేపథ్యంలో హుజురాబాద్ ను కేంద్రంగా చేస్తూ పివి జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం హుజురాబాద్ పట్టణంలో పివి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మేధావులు, యువకులు, ఉద్యోగులు ర్యాలీగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా మీదుగా పివి విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి, పివి విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయడం సంతోషకరమని, హుజురాబాద్ ను కేంద్రంగా చేస్తూ పివి జిల్లా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మన దేశానికి ప్రధాన మంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలు తెచ్చిన గొప్ప మేధావి పివి ఈ ప్రాంతం వాడని అన్నారు. అలాంటి మేధావిని గుర్తు చేసుకోవడం కోసం హుజురాబాద్ ను కేంద్రంగా చేస్తూ పివి జిల్లాను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజల కోరిక మేరకు హుజురాబాద్ ను పివి జిల్లాగా ప్రకటిస్తే ప్రపంచ మేధావిగా చెప్పబడిన పివి నరసింహారావు కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, యువకులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు ఈ విషయంలో ఐక్యంగా ఉండి ప్రభుత్వం జిల్లా ప్రకటించే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పివి జిల్లా సాధన సమితి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కొత్తూరు రమేష్, మాజీ కౌన్సిలర్ ముక్క రమేష్, సాదుల రవీందర్, ప్రభాకర్ రెడ్డి, రావుల వేణు, ఉద్యోగులు, యువకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో మహిళలకు సాధికారత

**- డాక్టర్ బియన్ రావు**

**సూర్య, హుజురాబాద్**



నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, వారికి స్వయం ఉపాధి లభిస్తే సాధికారత పొందుతారని బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బిఎన్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల న్యాక్ శిక్షణ కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి కార్యక్రమంలో కుట్టు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం కుట్టు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని అన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం, వాటి ఆర్థిక దిశగా అడుగులు వేయడమే లక్ష్యంగా ఫౌండేషన్ ముందుకు సాగుతుందని అన్నారు. శిక్షణ పొందిన అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాన్ని బాగుపరచుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు పలుచోట్ల నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ సర్టిఫికెట్ లు అందజేశారు. అనంతరం రెండో బ్యాచ్ కుట్టు శిక్షణ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాక్ అధికారి శ్రీనివాస్ రావు, మహిళలు పాల్గొన్నారు.



## క్షత్ర పర్యటనలతో విద్యార్థులకు విజ్ఞానం

**సూర్య, హుజురాబాద్**

విద్యార్థులు చదువుతో పాటు క్షత్ర పర్యటనల ద్వారా మరింత విజ్ఞానం పొందుతారని హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం డిగ్రీ కళాశాల బీకాం మొదటి సంవత్సరం విద్యార్థులు క్షత్ర పర్యటనలో భాగంగా ముల్కనూర్ మహిళా కో ఆపరేటివ్ పాల డైరీ ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాల సేకరణ, శుద్ధి, ప్యాకింగ్, సరఫరా గురించి, వాటికి అయ్యే ఖర్చు, ఆదాయాల గురించి డైరీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కొలిపాక రమేష్, సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈ నెల19న ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**

కార్మికుల,రైతుల,వ్యవసాయ కూలీల,పేద ప్రజల కడుపులు కొడుతూ కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ జనవరి 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శన,ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయచేయాలని సిఐటియు,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు.సిరిసిల్ల పట్టణం బి.వై.నగర్ లోని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు,రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక,రైతు, వ్యవసాయ



కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై జనవరి 19న జిల్లా కేంద్రంలో ప్రదర్శన ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు.అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య లు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలో కి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలను దూకుడుగా అవలంబిస్తూ కార్పొరేట్లకు దోచిపెడుతుందని మండిపడ్డారు.అట్టడుగు వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా చట్టంలోని విధానాలను మార్చుతూ విబిజిరామ్ జి పేరుతో బిల్లు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈనెల19న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన ధర్నా కార్యక్రమాల ను చేపట్టడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు,రైతులు, వ్యవసాయ కూలీలు,పేద ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అన్నల్దాస్ గణేష్,భింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా తరలించిన మట్టికి నేడువేలం

**సూర్య గంగాధర 02**

గంగాధర మండలం మధురనగర్ గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమి1012 సర్వే నెంబర్ నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలించి నిల్వ చేసివున్న మట్టికి వేలం పాట నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దారు అంబడి రజిత తెలిపారు. 34 టిప్పర్ ల మట్టి కుప్పలను (ప్రభుత్వ ఆదినములో వున్నదని వాటిని ఈ నెల 9న మధ్యాహ్నం 12 గంటలకు తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు వున్నది ఉన్నట్లుగా వేలం నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి కలవాఖరు పాల్గొనవచ్చాన్నారు. అనివార్యకారణాల వలన ఇట్టి వేలం పాట నిర్వహణ గాని, రద్దు పరచుటగాని ఆదీకృత అధికారికి పూర్తి అధికారం ఉంటుందన్నారు.

## అంత్యక్రియలకు గ్రామ సర్పంచ్ ట్రస్ట్

**సూర్య గంగాధర**

గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో ఉచిత అంత్యక్రియల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామ సర్పంచ్ ట్రష్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినట్లు సర్పంచ్ దాసరి శంకరయ్య తెలిపారు. గ్రామంలో గంగాధర భూలక్ష్మ(85) భర్త లచ్చయ్య అనే వృద్ధురాలు మరణించగా ఆమె అంత్యక్రియలకు అగు ఖర్చు మొత్తం సర్పంచ్ దాసరి శంకరయ్య ట్రస్ట్ ద్వారా నిర్వహించిన్నట్లు తెలిపారు. గ్రామంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ట్రస్ట్ ద్వారా ఉచిత అంత్యక్రియలతో పాటు ఆరోజు వచ్చినవారికి అన్నదానం చేస్తున్నారు.ఈ కార్యక్రమం ఆధ్వర్యంలో సంస్కారాల కైనా ఖర్చు మొత్తాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు.ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం మానవత ధర్మంగా తాను భావించి ఈ ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి నిర్వహించడం గ్రామప్రజల సహకారంతో జరుగుతుందని గ్రామ సర్పంచి తెలియజేశారు.

## పివి జిల్లా ఏర్పాటు చేయాలి

**- అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయనున్న నేపథ్యంలో హుజురాబాద్ ను కేంద్రంగా చేస్తూ పివి జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం హుజురాబాద్ పట్టణంలో పివి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మేధావులు, యువకులు, ఉద్యోగులు ర్యాలీగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా మీదుగా పివి విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి, పివి విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయడం సంతోషకరమని, హుజురాబాద్ ను కేంద్రంగా చేస్తూ పివి జిల్లా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మన దేశానికి ప్రధాన మంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలు తెచ్చిన గొప్ప మేధావి పివి ఈ ప్రాంతం వాడని అన్నారు. అలాంటి మేధావిని గుర్తు చేసుకోవడం కోసం హుజురాబాద్ ను కేంద్రంగా చేస్తూ పివి జిల్లాను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజల కోరిక మేరకు హుజురాబాద్ ను పివి జిల్లాగా ప్రకటిస్తే ప్రపంచ మేధావిగా చెప్పబడిన పివి నరసింహారావు కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, యువకులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు ఈ విషయంలో ఐక్యంగా ఉండి ప్రభుత్వం జిల్లా ప్రకటించే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామని అన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు, ట్రాక్టర్ సీజ్

**- గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు విద్యార్థుల బైండోవర్**

**సూర్య కరీంనగర్ క్రైమ్**

కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే మారుతి నగర్, కరీంనగర్ కు చెందిన సయ్యద్ నవాబ్ తండ్రి ఇమాం అనునతడు ఎటువంటి అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తన ట్రాక్టర్ నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు నిందితుడి పై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. ఇటీవల గంజాయి విక్రయించబోయి పట్టుబడిన ముగ్గురు బీటెక్ విద్యార్థులను కరీంనగర్ రూరల్ తహసిల్దార్ ముందు లక్ష రూపాయల పూచీకతుపై బైండోవర్ చేయడమైనది అని,ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అట్టి నిందితులపై రౌడీ, సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డివాచ్చరించారు.

## ఇంకుడు గుంతలు పూడ్చాలని తహసిల్దార్ కు వినతి..

**.సూర్య బోయినపల్లి..**

మండలం విలాసాగర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఉన్న ప్రమాదకరమైన ఇంకుడు గుంతలను తక్షణమే పూడ్చాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగుల ప్రశాంత్ కుమార్, విలాసాగర్ గ్రామ వార్డు సభ్యుడు దమ్మ వెంకటరమణ ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి పత్రం అందజేత.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతలు ఉండటం వల్ల విద్యార్థుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు,గతంలో ఇదే గుంతలో ఒక విద్యార్థి పడిపోవడంతో తీవ్ర గాయాలు కావడం కూడా జరిగిందని గుర్తు చేశారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా వెంటనే ఇంకుడు గుంతలను పూడ్చి పాఠశాల ఆవరణను సురక్షతంగా మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన తహశీల్దార్ సమస్యపై సానుకూలంగా స్పందించి,తక్షణమే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎంపిడివో ను కలిసిన గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కనపర్తి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం గురువారం వీణవంక మండల ఎంపిడివో మెరుగు శ్రీధర్ ని గ్రామ సర్పంచ్ మహాకాళ ఉమా శ్యాం సుందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తాటికొ ండ శశి కుమార్, ఉప సర్పంచ్ పార్లపల్లి బొందయ్య, వార్డ్ నెంబర్ పార్లపెల్లి తిరుపతి, కర్నే తిరుపతి, పులి ప్రకాష్, మహేష్, అశోక్, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ గౌడ్ చెప్పాలా లు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో మహిళలకు సాధికారత

**- డాక్టర్ బియన్ రావు**

**సూర్య, హుజురాబాద్**

నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, వారికి స్వయం ఉపాధి లభిస్తే సాధికారత పొందుతారని బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బిఎన్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల న్యాక్ శిక్షణ కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి కార్యక్రమంలో కుట్టు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం కుట్టు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని అన్నారు.



## ఆయిల్ పామ్ పంటలతో అధిక లాభాలు

**- వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక**

**సూర్య - కథలాపూర్**

ఆయిల్ పామ్ తోటలను సాగు చేయడం వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి కూసరి మౌనిక తెలిపారు. మండలంలోని బొమ్మేన క్లస్టర్ ఆద్వర్యంలో దూలురు గ్రామంలో గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఆయిల్ పామ్ తోటలను వేసుకొనే రైతులు ముందుగా ఎకరానికి 57 మొక్కలకి ఒక్కో మొక్కకి రూ: 20 ల చొప్పున రూ: 1140 లు డి డి తీయాలని సూచించారు. పంట వేసిన 4 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం వస్తుందని అన్నారు.ఈ పంట వల్ల చీడ పీడలు బెడద ఉండదని,కోతులు, పక్షల, అడవి పందుల తో పంటకు నష్టం ఉండదని స్పష్టం చేశారు.ఈ పంటను వేసిన 3 సంవత్సరాల వరకు అంతర పంటగా మొక్క జొన్న, సోయా, నువ్వు తదితర పంటలు వేసుకోవచ్చని పేర్కొన్నారు. అంతర పంటలు వేసుకున్న రైతులకు ఒక ఎకరానికి రూ:4200లు మూడు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం రైతు ఖాతా లో జమ చేస్తుందని అన్నారు.రైతులు గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఎగ్జిక్యూటివ్ మండల అధికారి శ్రావణ్, దూలూరు సర్పంచి రజియా బేగం - అజీమ్ , ఉప సర్పంచ్ పడాల శ్రీకాంత్, రైతులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ద్విచక్ర వాహనాలను జాగ్రత్తగా నడపాలి

**- ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్**



**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యార్థులు ద్విచక్ర వాహనాలను జాగ్రత్తగా నడపాలని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ బ్రాంచ్ లో ఫైనలియర్ చదువుతున్న విఘ్నేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడగా గురువారం కళాశాల ఆవరణలో శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ విఘ్నేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్ర వాహనాలను జాగ్రత్తగా నడపాలని, కన్న తల్లిదండ్రులకు శోకం కలిగించవద్దని హితువు పలికారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఒక విద్యార్థిని కోల్పోవడం చాలా బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- జడ్జి దుర్గం గణేశ్**

**సూర్య - సుల్తానాబాద్**

వాహనదారులు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ, ట్రాఫిక్ పోలీస్, జిల్లా రవాణా అధికార సంస్థ సంయుక్తంగా స్థానిక కోర్టు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి, హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించ వచ్చని సూచించారు. ఈ సందర్భంగా వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీ పువ్వు అందించి అభినందించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, జిల్లా రవాణా అధికారి రంగారావు, మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ శివ స్వప్న, మసూద్ ఆలీ, ట్రాఫిక్ సిఐ అనిల్, పోలీస్ సిఐ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, ఒడ్నాల రవీందర్, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివ కృష్ణ, రవి కిరణ్ , స్నేహ, పృథ్వీ , పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**-జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు**

**సూర్య-గోదావరిఖని**



రహదారి భద్రత లో భాగంగా వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించిన వారమవుతామని జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ -అలైవ్ కార్యక్రమం లో భాగంగా రోడ్డు ప్రమాద రహిత సమాజం, ప్రమాదాలలో మరణాలు నియంత్రణ లక్ష్యంతో మండల న్యాయ సేవాధికార సంస్థ, రామగుండం ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు రహదారి భద్రత, న్యాయ పరమైన అంశాలు, ట్రాఫిక్ నియమాలపై ఇక్కడి అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలను నివారించవచ్చునని చెప్పుకొచ్చారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాధాన్యత, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు ప్రమాదాల సందర్భంలో చట్టపరమైన హక్కులు, బాధ్యతలపై న్యాయ సేవాధికారులు అవగాహన కల్పించారు. అనంతరం అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ నుండి ప్రారంభమైన ర్యాలీని జిల్లా అదనపు జడ్జి జెండా ఊపి ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని సెషన్స్ జడ్జి ఐ.సురజ్ రాజ్ సింగ్, ప్రిన్సిపల్ జడ్జి ఎన్.వెంకట సచిన్ రెడ్డి, ద్వితీ అదనపు న్యాయమూర్తి దుర్వ వెంకటేష్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ లు హరిశేఖర్, రామరాజు తో పాటు పలువురు న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ పదవికి రాజీనామా

**సూర్య, మల్లాపూర్**

ప్రమాణ స్వీకారం జరిగిన పదహారు రోజులకే ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేసిన ఘటన మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మండలంలోని నడికుడ గ్రామంలో గ్రామం, పల్లె ప్రజలకు ఆనవాయితీగా వస్తున్న.. ఒక పదవి గ్రామానికి అయితే మరో పదవి పల్లె కి అనే ఒప్పందం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు గ్రామానికి చెందిన వారు కైవసం చేసుకోవడంతో ప్రమాణ స్వీకారం నుండి మొదలుకొన్న వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. పల్లె ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో నడికుడ ఉపసర్పంచ్ తన ఉపసర్పంచ్ పదవికి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తూ ఎంపిడివో కి గురువారం రాజీనామా పత్రం అందజేసారు. ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచిచూడాలి

# ఐలయ్య కుటుంబానికి ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని వినతి

**సూర్య, జగిత్యాల**



స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి పరిహారం చెల్లించాలని ఎస్ టి యు జిల్లా నాయ కులు ప్రభుత్వాన్ని కోరారు.జిల్లాలోని పెగడపల్లి మండలం నామాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఐలయ్య సెప్టెంబర్ 26 న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణకు హాజరైన సందర్భంలో అకస్మాత్తుగా గుండె పోటుకు గురై చికిత్స పొందుతూ మరణించాడు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఆయన భార్య పిల్లలు అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కి గురువారం వినతి పత్రం సమర్పించారు. వారి వెంట ఉన్న స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ , పాలేపు శివరామకృష్ణ మాట్లాడు తూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనం దున ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మండల యాదవ సంఘం అధ్యక్షునికి మాతృవియోగం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ ఉమ్మడి మండల యాదవ సంఘం అధ్యక్షుడు, సెంటినరీ కాలనీ వాణి సెకండరీ పాఠశాల పి.ఈ.టీ బుద్దుల తిరుపతి యాదవ్ తల్లి బుద్దుల లక్ష్మ గురువారం రాత్రి మృతి చెందారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో నివాసముండే ఈమె గత కొద్దిరోజు లుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. ఈమె మొదటి కుమారుడు పరుశరాం సింగరేణి ఉద్యోగం చేస్తుండగా, మూడో కుమారుడు బుద్దుల తిరుపతి రవి యాదవ్ జేఎన్టీయూ కళాశాలలో పనిచేస్తున్నాడు. గ్రామంలో ఈమె అంత్యక్రియలు నిర్వహించారు.

# స్థానికంగా ఉండని వారిని ఓటర్ జాబితా నుండి తొలగించండి

**-తహసీల్దార్ పర్నంది సుమన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



స్థానికంగా నివాసం ఉండని వారిని ఓటర్ జాబితా నుంచి తొలగించాలని తాహసీల్దార్ పర్నంది సుమన్ సూచించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితా- కేంద్ర ఎలక్షన్ కమిషన్ నిబంధనలను సరిగ్గా నిర్వహిస్తున్నారా! లేదా! అని పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఓటర్ లిస్ట్ లో డబుల్ పేర్లు ఉన్న, మృతి చెందిన, స్థానికంగా ఉండకపోయినా వారి పేర్లు తొలగించాలన్నారు. 2002 లో ఓటర్ లిస్టులో పేరు ఉండి, ప్రస్తుతం 2025 లో పేర్లు ఎలా ఉన్నాయో పరిశీలించాలని ఆయన కోరారు. బీ.ఎల్.ఓ లు ఓటర్ లిస్టును క్షణంగా పరిశీలించాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంభట్ల మానస, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

# యోగ పై విద్యార్థులకు అవగాహన

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ పాఠశాలలో పిఎంశ్రీ పథకంలో భాగంగా ప్రధానోపాధ్యా యురాలు శారద ఆధ్వర్యంలో గురు వారం రోజున యోగ శిక్షకురాలు టి.స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు యోగ పై విద్యార్థులకు ఆసనాలు వేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. ప్రతిరోజు విద్యార్థులు యోగ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగాను ఉంటూ చదువుపై ఏకాగ్రతను పెంపొందించుకుంటారని వారన్నారు.

# సామాజిక సేవలో యువత ముందు ఉండాలి

**సూర్య, కొత్తపల్లి ;**

సామాజిక సేవలో విద్యార్థులు, యువత ముందు ఉండి సమాజానికి సేవ చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్ , సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి మాట్లాడుతూ యువత తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని అన్నారు.మహనీయుల స్ఫూర్తి తో ముందుకు వెళ్లాలని యువత కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అను మల్ల మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# శివాజీకి పలువురి అభినందన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన వన్నాల శివాజీని గురువారం పలువురు నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు సేవలందిస్తూ, ఉప సర్పంచుల హక్కుల కోసం పాటుపడుతూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కాగా ఈ సంఘంలో ఎన్నికైన శనిగరపు ఐలయ్య, గీసిడి శైలజ మహేందర్ రెడ్డి, బండి రాజా గౌడ్, మండ సతీష్, బండి నరేష్ గౌడ్, ఆవుల రాజ్ కుమార్, ఇప్పలపల్లి రామకృష్ణ, జనగామ రాజేశ్వర రావు, బొల్లవేణి అజయ్, గిన్నారపు మహేందర్ లను పలువురు అభినందించారు.

# ఘనంగా ఐ. వీ. వై పాఠశాల వార్షికోత్సవం

**-అలరించిన విద్యార్థుల నృత్యాలు**

**- ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలోని సీతారాం పూర్ లో గల ఐ. వి.వై ఇంట ర్నేషనల్ పాఠశాలలో ఫియస్ట 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని ,విద్యా ర్థులు ఆట పాటలతో అలరించారు. ముఖ్య అతిథిగా హాజరైన కరీం నగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు , క్రమ శిక్షణ గా విద్య ను అభ్యసించి ఉన్నత లక్ష్యల వైపు వెళ్ళాలని పేర్కొన్నారు.విద్యా సంస్థల చైర్మన్ వసుల మహేష్ మాట్లాడుతూ ఫియస్ట కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండేందుకు అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువా రం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సన్మాన సభలో కూరపాటి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ కూరపాటి రాధిక లు ప్రజా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సేవా రంగం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామస్థాయిలో విస్తరించేందుకు కూరపాటి ఫౌండేషన్, కూరపాటి హాస్పిటల్స్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం

**సూర్య, గంభీరావుపేట**



నూతనంగా ఎన్నికైన మండలంలోని 22 గ్రామపంచాయతీల సర్పంచులకు ఎంపీడీవో రాజేందర్, తహసీల్దార్ మారుతి రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ హనుమంత్, ఎంపీ ఓ సుధాకర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధికారులు నూతన ఎన్నికైన సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని సర్పంచ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పంచాయితీ కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన కామర్స్ కళాశాలలో అవార్డు ప్రధానం

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల్లో చంద్రబాబు శంకరశెట్టి మెమోరియల్ అవార్డు ప్రధాన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి హరికాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రానిస్తూ మంచి విద్యని అభ్యసిస్తూ ఎన్నో బహుమతులు పొందాలని కోరుతూ ఈ అవార్డును అందజేసిన ఉస్మానియా ఆచార్యులు ప్రశాంత్ ఆత్మకి ధన్య వాదాలు తెలిపారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ పట్టుదల, కృషి, క్రమశిక్షణతో విద్యార్థులు కష్టపడాలని, మంచి అవకాశాల కొరకు ముందుండాలన్నారు. బహుమతి ప్రదాత ఆచార్య ప్రశాంత ఆత్మ




మాట్లాడుతూ ఈ అవార్డు ఇవ్వటం చాలా ఆనందంగా ఉన్నదని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని అలాగే సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని చెప్పారు. ప్రత్యేక అతిథి ఆచార్య జాస్తి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకుల మధ్య నిరంతరం పరస్పర సంబంధాలు ఉండాలని చదువుతోపాటు ఇతర అంశాల పట్ల అధ్యాపకుల సలహాలు తీసుకొని ఉన్నత అవకాశాల కొరకు శ్రమించాలని కోరారు. పరీక్షల నియంత్రణాధికారి డా. సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించి అవార్డులతో పాటు బంగారు పథకాలు కూడా సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమ అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ కామర్స్ విభాగంలోని విద్యార్థుల విషయంలో అన్ని సబ్జెక్టులతోపాటు వివిధ అంశాల పట్ల అవగాహన కార్యక్రమాలు, విద్యార్థుల ఉపాధి అవకాశాల కోసం కార్యశాలలు నిర్వహిస్తున్నామని, ఈ అవార్డు మన కళాశాలకు రావడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు డా. తిరుపతి, డా. నరేష్, డా. పరుశరాములు, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డా. శ్రీరంగ ప్రసాద్, డా. మనోహర్, ఇతర కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తి దారుల ద్వారా సహకార సంఘాల ప్రగతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి మరింత సులభతరం అవుతుందని జిల్లా సహకార అధికారి సి.మనోజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గురువారం నాడు జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో ఎఫ్పీఓ (రైతు ఉత్పత్తి సంస్థ) లుగా ఎంపికైన జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కు సామర్థ్య పెంపుదలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న జగిత్యాల జిల్లాలో ఎఫ్పీఓల ద్వారా సహకార సంఘాలు రైతులకు చేరువ కావాలని సూచించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక అభివృద్ధి మార్పులకు శ్రీకారం చుట్టాలని ఎఫ్పీఓలను కోరారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అనుసరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు కావలిసిన ఎరువులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అదేవిధంగా రైతులకు అవసరమైన విత్తనాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎఫ్పీఓ సభ్యత్వ నమోదులో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన రాయికల్ సొసైటీ పర్సన్ ఇన్ ఛార్జ్ సాయి కుమార్ గౌడ్, కార్యదర్శి రవి ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ కాకతీయ సహకార శిక్షణ సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎఫ్పీఓ ల ద్వారా జిల్లాలో రైతులకు జాతీయ స్థాయిలో మార్కెట్లు అందుబాటులో వస్తాయన్నారు. ఎఫ్పీఓ ల ఏర్పాటు లో జగిత్యాల జిల్లా రాష్ట్రం లో రెండో స్థానంలో ఉందన్నారు. కార్యక్రమం లో బుసరి శ్రీనివాస్, బీర్పూర్, రాయికల్ పాక్స్ మాజీ అధ్యక్షులు రాంచందర్ రావు, మల్లా రెడ్డి, ఇతర సంఘ సభ్యులు, సహకార శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## జాగృతి విద్యా విహార్ విద్యార్థుల సంక్రాంతి సందడి

**సూర్య జగిత్యాల అర్బన్**



సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో జాగృతి విద్యా విహార ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పొలం బడిబాట కార్యక్రమం కనువిందుగా సాగింది. మన సాంస్కృతి సంప్రదాయలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో పాఠశాల యజమాన్యం ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమన్నీ మాజీ ఎంపీపీ జంగిలి రాజిరెడ్డి ప్రారంభించి గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పూరవీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థుల ఉత్సాహం ఉరకలేసింది. అనంతరం ఏర్పాటుచేసిన భోగి మంటల కార్యక్రమంలో అందరూ పాల్గొని పాత జ్ఞాపకాలను వీడి కొత్త వెలుగులు వైపు సాగాలని ఆకాంక్షంచారు. మాజీ జెడ్పిటిసి జంగిలి సత్తమ్మ,పాఠశాల ప్రిన్సిపల్ జంగిలి తిరుపతి నేతృత్వంలో విద్యార్థులు పొలాల్లోకి వెళ్లి ప్రకృతిలో మమేకమయ్యారు. వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ పొలంబడి బాట పిల్లలకు కొత్త అనుభూతిని అందించింది. సాంప్రదాయ దుస్తులు చిన్నారులు చేసిన సందడి గ్రామంలో పండుగ వాతావరణాన్ని ముందే తీసుకొచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగిలి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు మన మూలమైన వ్యవసాయం, పొలం బాడిబాట విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పంటలు పండించే విధానం రైతు కష్టం, ప్రకృతి ప్రాముఖ్యతను పండుగ విశిష్టతలను తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్, ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, వార్డ్ నెంబర్స్ గర్వందుల కళ్యాణి జలంధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రాముల పల్లె, రాజారాం పల్లె, ఏడు మెటల పల్లె, లింగాపూర్, మద్దులపల్లె గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల వద్ద మహిళలకు ఆయా గ్రామ సర్పంచులు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ చీరలు పథకం ద్వారా కోటి మంది మహిళలకు చీరలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అర్హులైన ప్రతి మహిళకు చీరలు అందిస్తామని సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అమిరి శెట్టి మల్లారెడ్డి, కాశెట్టి వీరేశం, మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి, వెల్మ బలరాంరెడ్డి, రమేష్ నాయక్ ఉప సర్పంచ్లు గజ్జి రమ తిరుపతి, అజ్మీర రజిత, ఏగుర్ల మహేందర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పనుల్లో జాగ్రత్తలు పాటించాలి

**సూర్య పెగడపల్లి**



గ్రామ అభివృద్ధి పనుల్లో అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఇన్చార్జి పంచాయతీ అధికారి వై రేవంత్ అన్నారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో గురువారం జిల్లా ఇంచార్జి పంచాయతీ అధికారి వై. రేవంత్ పలు అభివృద్ధి పనులు, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, గ్రామపంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పనుల అమలులో తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులు నిర్వహించాలని పంచాయతీ సెక్రెటరీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశిధర్ రెడ్డి, సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సురకంటి సత్తి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్,వార్డు సభ్యులు ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంక్షమానికి కృషి

**- జోనల్, జిల్లా గౌరవాధ్యక్షుడు ఒరుగంటి రమణారావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంక్ష మానికి తనవంతు కృషి చేస్తానని జోనల్, జిల్లా గౌరవాధ్యక్షుడు ఓరుగంటి రమణారావు అన్నారు. గురువారం టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 డైరీని అయన ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొనగా, రిటైర్డ్ టిఎస్ ఆర్టీసీ జిల్లా కమిటీ అధ్యక్షుడు కమటాల రవీందర్ ఆధ్వర్యంలో డైరీని ఆవిష్కరించారు. జగిత్యాల పట్టణంలోని ఎల్ జి గార్డెన్లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కె హెచ్ పి రావు, ప్రధాన కార్యదర్శిగా జే రాజేశం, జాయింట్ సెక్రటరీగా యం ఏ హకీమ్, కోశాధికారిగా యం ఎల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జే దేవయ్య, వి మురళీధర్, అసిస్టెంట్ సెక్రెటరీలుగా బి ఎల్ నర్సయ్య, జనార్దన్, పబ్లిసిటీ, ఆర్గనైజింగ్ సెక్రెటేరిలుగా ఎస్ ఆర్ రావు, జవహర్ లాల్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రావుతో పాటు జోనల్ అధ్యక్షుడు తొగిటి గంగాధర్,పల్లెర్ల ప్రభాకర్,వేముల కిషన్ రావు,ఎస్ డి తయార్,వెంకట్రావుతో పాటు పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు

## సహస్ర లింగాల ఆలయంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాలలో నూతనంగా ఎన్నికైన టియూ డబ్ల్యూజె (ఐజె యూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సహస్ర లింగాల ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా ఆలయానికి ఆహ్వానించినారు. ఈ నేపథ్యంలో ఆలయంలో వేద బ్రాహ్మణుల చేత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులందరికి ఆ సంఘ బాధ్యులు శుభాకాంక్షలు తెలిపి, వేద బ్రాహ్మనులచే ఆశీర్వచనాలు, స్వామి వారి ప్రసాదాలు అందించి, ఆలయ ట్రస్టీ, చైర్మన్ నలమాసు గంగాధర్, మేనేజింగ్ డైరెక్టర్ కొయ్యడ రమేష్, ట్రెజరర్ కొయ్యడ శేఖర్, కార్యవర్గ సభ్యులు తిరుపతి గౌడ్, చంద్ర శేఖర్లు కండువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు శని గరపు శ్రీనివాస్, కోశాధికారి బోయిని పల్లి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, ఎల్ల క్రాంతి కుమార్, సామ మహేష్, కట్కూరి సంతోష్, ఎండి సాబేర్ అలీలు పాల్గొన్నారు.

## ఐలయ్య కుటుంబానికి ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలి

**- అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన ఐలయ్య భార్య, పిల్లల్లు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




పెగడపల్లి మండలం నామాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26న జరిగిన స్థానిక సంస్థ ల ఎన్నికల శిక్షణకు హాజరైన సంద ర్భంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఆయన భార్య పిల్లలు అదనపు కలెక్టర్ రాజా గౌడ్‌కి గురువారం వినతి పత్రం సమర్పించారు. వారి వెంట ఉన్న స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా (పరిహారం) మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన ఉపాధ్యాయుడు ఐలయ్యకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

# గెలుపు గుర్రాలకే సీట్లు

**- టిక్కెట్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని తేల్చిన బండి సంజయ్**
**- సర్వే ఆధారంగానే టిక్కెట్లు ఇవ్వండి**
**- కలిసికట్టుగా ప్రచారం చేసి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం**
**- కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బాసటగా నిలిచిన కరీంనగర్ కార్పోరేషన్ బీజేపీ నాయకులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గెలుపు గుర్రాలకే సీట్లు ఇస్తామని...టిక్కెట్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.గురువారం కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ అధ్యక్షతన కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ నాయకుల సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, కోమాల ఆంజనేయులు, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బోయినపల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సంక్రాంతి తరువాత ఏ క్షణమైనా మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీకి మంచి వాతావరణం ఉందని, ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారని చెప్పారు. టిక్కెట్ల విషయంలో ఎవరూ



ఆందోళన చెందవద్దన్నారు. తాను ఎవరికీ టిక్కెట్లు ఇస్తానని హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. కొంతమంది తన కుటుంబ సభ్యుల ద్వారా టిక్కెట్లు కావాలంటూ ఒత్తిడి చేయిస్తున్నారని, అలాంటి వారికి టిక్కెట్ ఇవ్వబోనని తేల్చి చెప్పారు. బీజేపీలో కుటుంబ సభ్యుల జోక్యం ఉండబోదని స్పష్టం చేశారు. టిక్కెట్ల కేటాయింపులో ఏయే అంశాలను పరిగణలోకి తీసుకోవాలో సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకుల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన నాయకులంతా "టిక్కెట్ ఎవరికి ఇచ్చినా మా డివిజన్‌లో బీజేపీ అభ్యర్థినే గెలిపిస్తాం. దయచేసి సర్వే ఆధారంగానే టిక్కెట్లు ఇవ్వండి. మాకు టిక్కెట్ రాకపోయినా నారాజ్ కాబోం. రెబల్ గా పోటీ చేయబోం. కలిసికట్టుగా ప్రచారం చేసి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం" చేతులెత్తి ముక్తకంఠంతో నినదించారు. దీంతోపాటు గడప గడపకూ వెళ్లి కేంద్రం చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లు అడుగుతామని చెప్పారు. బీజేపీకి ఓటేయకపోతే కరీంనగర్ ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తామని తెలిపారు. ప్రజల్లో బీజేపీకి మంచి వాతావరణం ఉన్న నేపథ్యంలో బయట పార్టీల నుండి ఎంతో మంది నాయకులు రావడానికి ప్రయత్నిస్తున్నారని, అందులో అవినీతిపరులను, కబ్జాదారులను మాత్రం చేర్చుకోవద్దని కోరారు.



# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

**- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్**

**సూర్య కోనరావుపేట**

గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఇది స్వర్ణావకాశమని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ అన్నారు. ప్రభుత్వం అందించే పూర్తి సహకారంతో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షంచారు.కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన నూతన సర్పంచ్‌లను గురువారం న్యాత నవీన్, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి, బావుసాయిపేట్, లచ్చపేట తండా, కోనరావుపేట, ఎగ్లాస్‌పూర్, మల్కాపేట, మర్తన్నపేట, రామ



న్నపేట, నాగారం, అజ్మీర తండా గ్రామాల్లో గెలుపొందిన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి అవసరాలపై వివరంగా చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూవేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గంలోని పల్లెలన్నీ అభివృద్ధిలో పోటీ పడేలా ముందుకు సాగాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ పరమావధి అని, మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్న ఆయన, ప్రజాప్రతినిధులతో కలిసి యూత్ కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,ఆయా గ్రామాల సర్పంచులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, దినేష్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, వినయ్, పెంట శ్రీకాంత్, సందేల శేషి, వెంకటేష్, బాబు, అష్షు తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ,జిల్లా సహకార, తిరుమల ఆయిల్ కంపెనీ,ప్రాథమిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్పత్తి కమిషనర్ మరియు కార్యదర్శి ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలం లోని బ్రాహ్మణపల్లి రైతువేదికలో ఉద్యాన వ్యవసాయ మరియు సహకార శాఖల సిబ్బందికి ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఆయిల్ పామ్ కంపెనీ సీఈవో కేశవ్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట లాభాలు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని అన్నారు . మార్కెటింగ్ సదుపాయం రైతు ఇబ్బంది కాకుండా 10 కిలో మీటర్ల దగ్గరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. గెలలు కొనుగోలు చేసిన 2 రోజులలో రైతు ఖాతాలో జమ చేస్తామని అన్నారు. పెద్దరత్పల్లె గ్రామం శ్రీరాంపూర్ మండలంలో ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, చిన్నకల్వల గ్రామశీ సుల్తానాబాద్ మండలంలో ఆయిల్ పామ్ నర్సరీలో నాణ్యమైన మొక్కలు పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి ఆయిల్ పామ్ పంటకి ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి వివరించారు. ఆయిల్ పామ్ పంట సాగును విస్తరించాలని మరియు ఆయిల్ పామ్ పంట ను ప్రోత్సహించాలని అనుబంధ శాఖ లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ సహకార అధికారి శ్రీమాల,హార్టికల్చర్ ఆఫీసర్లు,మండల వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి ఆదిణంలో సర్పంచికి ఘన సన్మానం

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం, చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివ ప్రసాదులకు, సిద్దిపేట జిల్లా కొమరవెల్లి దేవస్థానం అర్చకులు ఘనంగా సన్మానం చేశారు. సర్పంచ్ భవాని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మొక్కులు తీర్చుకున్నామని, చిగురుమామిడి మండల ప్రజలను ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా చూడాలని స్వామివారిని వేడుకున్నట్టు ఆమె తెలిపారు. అనంతరం సన్మానం చేసిన అర్చక బృందానికి, ఆలయ కమిటీ సభ్యులకు, కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ భవాని శివప్రసాద్.




## అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు చేపట్టాలి

**- సోమిశెట్టి దశరథం**

**సూర్య సిరిసిల్ల టౌన్**



జిల్లాలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలంటూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్‌కి ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మద్యం దుకాణాల నుండి అక్రమంగా మద్యం రవాణా కావడంచే బెల్ట్ షాపులు విచ్చలవిడిగా తయారైనయని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుజ్జె దేవదాస్,ఆకనీ సత్తయ్య, సలేంద్రి ఎల్లయ్య,రాజేశం,బొలపర్తి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా రంగవల్లుల రంగుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 32 వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి కూరపాటి కావ్య సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటింటికి రంగురంగుల ముగ్గులను పంపిణీ కార్యక్రమానికి శ్రీకరం చుట్టారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 32 వ వార్డు బివై నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచే కూరపాటి కావ్య సతీష్‌లు ఇంటింటా సంక్రాంతి ముగ్గులను పంపిణీ చేపట్టారు.కూరపాటి శ్రీశైలం గతంలో 32 వార్డు నుండి పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓటమిపాలైనప్పటికీ కరోనా కష్టకాలంలో ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటు కూరగాయలను ఉచితంగా పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 72 మందికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 17 మందికి,29 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి నిర్మాణం చేస్తున్నారు.రెండు రోజుల క్రితం ఇంటింటికి కూరగాయలు పంపిణీ చేయగా సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఇంటి ముందు రంగవల్లులు వేయడానికి వివిధ రకాల కలర్స్ ముగ్గులను పంపిణీ చేశారు.రానున్న కౌన్సిల్ ఎన్నికల్లో 32 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలిచే కూరపాటి కావ్యం ఆదరించి గెలిపించాలని ఈ వార్డుకు సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## వికాస్ కళాశాలలో రంగవల్లుల పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని వికాస్ డిగ్రీ,పీజీ కళాశాలలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు.విద్యార్థినిలు ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వికాస్ డిగ్రీ,పీజీ కళాశాలలో రంగవల్లుల పోటీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొని అందమైన ముగ్గులను వేశారు.వేసిన ముగ్గులలో ఉత్తమ ముగ్గుకు బహుమతులను కళాశాల కరస్పాండెంట్ గుగ్గిల జగన్ గౌడ్ చేతుల మీదుగా అందించారు.

## నేరాల నియంత్రణ పై దృష్టి సారించాలి

**- డిఎస్పీ ఆడ్లూరి రాములు**

**సూర్య - కథలాపూర్**



మండలంలో నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని మెట్‌పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు స్థానిక ఎస్సై నవీన్ కుమార్‌కు సూచించారు. గురువారం ఆయన పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం మాట్లాడారు.గ్రామాలలో దొంగతనాలు, నేరాలు జరగకుండా ఎప్పటికపుడు గస్తీ తిరగాలని, గంజాయి మత్తు పదార్థాలను అరికట్టాలని అన్నారు. అంతకుముందు పోలీస్ స్టేషన్‌ను, వాటి నిర్వహణ పై ఆరా తీశారు. బ్యారెల్ గదిని, నేరాల నమోదు బుక్, రికార్డు బుక్ లను, పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి ఎస్సైని అభినందించారు. ఈ సందర్భంగా కోరట్ల సి ఐ సురేష్ బాబు, కొరట్ల ఎస్సై రామచంద్రం గౌడ్, ఎ ఎస్ ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఇన్నరెడ్డి, కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ దయతో రాలేదు

# కేసీఆర్ నాయకత్వంలో వచ్చింది

### - రాహుల్ గాంధీ అమూల్ బేబీనే - రాహుల్ గాంధీని కేటీఆర్ విమర్శించడంలో తప్పేముంది

### - ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నించడం ప్రతిపక్ష ధర్మం

**సూర్య - మానకొండూర్**

ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. 'టిట్ ఫర్ టాట్ట దెబ్బకు దెబ్బ' ఇదే కేటీఆర్ బీఆర్ఎస్ విధానం. మేము మౌనంగా కూర్చోమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామ కృష్ణారావు అన్నారు.కేటీఆర్ పై తెలంగాణ కాంగ్రెస్ మంత్రులు చేసిన వ్యాఖ్యలకు జీవీ రామకృష్ణ రావు దీటైన సమాధానం ఇచ్చారు. మానకొండూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జివి రామకృష్ణారావు మాట్లాడారు.కాంగ్రెస్ కేటీఆర్‌ను విమర్శిస్తూ చేస్తున్న హడావుడి పూర్తిగా ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనంఅని బుద్ధి చెప్పి గడ్డి తినుడునే గుర్తుకు తెస్తోందన్నారు.అసభ్య పదజాలాన్ని రాజకీయాల్లో మొదటిగా ప్రవేశపెట్టింది కేటీఆర్ కాదన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై అనుచిత భాష వాడుతున్నాడరాని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై అసభ్య వ్యాఖ్యలు చేసినప్పుడు కాంగ్రెస్‌కు భాష, నైతికత గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు అనడం తెలంగాణ ఉద్యమాన్ని అవమానించడమే.అదే లాజిక్ ప్రకారం భారత స్వాతంత్ర్యం కూడా లండన్ ఇచ్చిందని అనాలా? తెలంగాణ ఎవరి దయతో కాదు కేసీఆర్ నాయకత్వంతో వచ్చిందన్నారు. రాహుల్ గాంధీని కేటీఆర్ విమర్శించడం లో తప్పేముందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నించడం ప్రతిపక్ష ధర్మం అన్నారు.వరంగల్ సభలో రాహుల్ ఇచ్చిన హామీలులను జీవిఆర్ గుర్తు చేశారు. రైతులకు రూ.15,000, భూమి లేనివారికి రూ.12,000, కౌలు రైతులకు ఎక



రాకు రూ.15,000, రుణమాఫీ, ఇవి కాంగ్రెస్ వాగ్దానాలేఅని వీటిని కేటీఆర్ కల్పించలేద అన్నారు.ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మర్చిపోతుంది కానీ బీఆర్ఎస్ కాదన్నారు.నిత్యం కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రతి రోజు ప్రశ్నిస్తుందన్నారు.ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నాయకులు అసహనం చూపిస్తున్నారని తెలిపారు.గాంధీ కుటుంబ నిజాయితీపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని నేషనల్ హెరాల్డ్ కేసు న్యాయస్థానాల్లో ఉన్న వాస్తవం కదా అని ప్రశ్నించారు.కేటీఆర్ న్యూటన్ మూడో నియమాన్ని అనుసరిస్తున్నారని ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. 'టిట్ ఫర్ టాట్ట', 'దెబ్బకు దెబ్బ' ఇదే కేటీఆర్, బీఆర్ఎస్ విధానం. మేము మౌనంగా కూర్చోమన్నారు. నెహ్రూ పై బీజేపీ దాడులకు తెలంగాణ కాంగ్రెస్ స్పందించలేదని.నెహ్రూ చరిత్రపై తెలంగాణ కాంగ్రెస్‌కు అవగాహన లేదన్నారు. కానీ రాహుల్ మీద స్పందిస్తున్నారు, నెహ్రూ కంటే రాహుల్ గొప్పోడా అని మండి పడ్డారు.బీవీ రాంజీ పథకం పేరుతో మోదీ ప్రభుత్వం కాంగ్రెస్‌ను ఉచ్చు బిగించిందన్నారు. బీవీ రాంజీ పూర్తి నామంలో రాముడి పేరు లేదన్న నిజం కాంగ్రెస్‌కు తెలియక పోవడం సిగ్గుచేటు అన్నారు. గాంధీ పేరు తీసేస్తే ముద్దుల ఉన్నారు తప్ప ఒక్కడు స్పందించలేదని చెప్పారు. రాహులుకి అవగాహన లేక వందేమాతరం 150వ జయంతి అంశంలో కాంగ్రెస్ బీజేపీ ఉచ్చులో పడింది.ఇది కాంగ్రెస్ వ్యూహ వైఫల్యం. ముందు కాంగ్రెస్ మోదీ ఉచ్చుల నుంచి బయటపడాలి. ఇక్కడ రాహులు గాంధీ భజన చేయడం కాదు ఢిల్లీ లో రాహులుని కాపాడు కోండి అని హితవు పలికారు.కేసీఆర్ ఆనవాళ్లు తుడిచేస్తానన్న రేవంత్ రెడ్డి ఇక్కడ ఏమి చేయ లేదు బీఆర్ఎస్ కు అడ్డుకునే శక్తి కాంగ్రెస్‌కు లేదన్నారు. కాని మోదీ ప్రభుత్వం కాంగ్రెస్‌ను నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోంది కానీ రాహుల్ గాంధీ కి అడ్డుకునే శక్తి లేదని ముందు కాంగ్రెస్ తన అస్తిత్వాన్ని కాపాడుకునే ప్రయత్నం చేసుకోండన్నారు.రాహుల్ గాంధీ అధ్యక్షుడయ్యాక కాంగ్రెస్ క్షణించిందని,రాహుల్ రాజకీయంగా 'ఐరన్ లెగ్గ ప్రజల్లో రాహుల్ ప్రభావం శూన్యం. ప్రజావ్యతిరేక విధానాలపై ఆయన ఉద్యమం నిర్మించలేని అసమర్థుడు.నెహ్రూ స్వాతంత్ర్య సమరయోధుడు,ఇందిరా గాంధీ ఐరన్ లేడీ, రాజీవ్ గాంధీ ఐటీ విప్లవానికి పునాది,అదే కుటుంబంలో రాహుల్ ప్రభావం మాత్రం శూన్యం అన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గ్రహించడం లేదు.బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రశ్నించడం ఎప్పుడూ ఆపదు. రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మేము సంపూర్ణంగా సమర్థిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలు, పనితీరుపై ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో తప్పు కాదు అది ప్రతిపక్ష ధర్మం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, సర్పంచులు పారునంది కిషన్, వెన్న అనిల్, నాయకులు శతారాజు యాదగిరి,నెల్లి మురళీ,బోడ శేఖర్,సందీప్,చంద్రమౌళి, అభిలాష్, నెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీకాలనీ పోస్టాఫీసు ఎత్తి వేస్తే ఆందోళనలు తప్పవు

**- స్థానిక ప్రజాప్రతినిధుల హెచ్చరిక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని పోస్టాఫీసును ఎత్తి వేస్తే ఆందోళన లు తప్పవని స్థానిక ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. సెంటినరీ కాలనీ సింగరేణి క్వార్టర్ లలో ఉన్న పోస్టాఫీసు ను ఎత్తి వేయవద్దని స్థానిక సర్పంచులు పల్లె ప్రతిమపివీరావు(రత్నాపూర్), చిందం మహేష్(పన్నూరు), బీజేపీ సీనియర్ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ కోరారు. దీనికి తోడు ఈ పోస్టాపీసు కు విద్యుత్ లేక జనరేటర్ పనిచేయక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పన్నూరు గ్రామానికి చెందిన తడక శ్రీను అనే వ్యక్తి తల్లికి రూ.లక్ష కు పైగా చెల్లించకుండా ఇబ్బందులు చేయడంపై వారు ఆగ్రహం వెళ్లబుచ్చారు. ఈ ప్రాంతంలో పోస్టాపీసు బాధితులందరికీ తక్షణమే డబ్బులు చెల్లించాలని అన్నారు. ఈ పోస్టాపీసు లో ఇందిరమ్మ గృహాల బిల్లులు, పెన్షన్ లు, సింగరేణి ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ పథకాలు సంబంధించిన 5 వేల ఖాతాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వారు పోస్టాపీసు ముందు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రపు ప్రవళిక-ప్రశాంత్, వార్డు మెంబర్లు తన్నీరు ప్రదీప్, పున్నం మణితేజ, పెగడ పూర్ణచందర్, నగునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల సమస్యల పరిష్కారానికి కృషి

**- సమీక్ష సమావేశంలో సర్పంచ్**

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని వేల్జి పూర్ గ్రామంలోని వార్డు సమస్యల పరిస్కారానికి కృషి చేద్దాం అని నూత నంగా ఎన్నికైన సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతిలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వార్డుల్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని కోరారు.

## కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కేటీఆర్‌పై చేసిన వాక్యలను వెనక్కి తీసుకోవాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా మీ జాగీరు కాదని,ప్రజాస్వామ్యంలో మాట్లాడే ముందు మీ అర్హత ఏంటో తెలుసుకోవాలని రాజేందర్ రెడ్డికి సూచించారు.కేటీఆర్ ప్రజాదరణ ను ప్రజల నుంచి వస్తున్న విశేష ఆదరణను చూసి ఓర్వలేకనే ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా ఈ అవివేకపు వ్యాఖ్యలను మానుకోవాలని హెచ్చరించారు.ఇకపై ఇటువంటి చిల్లర మాటలను మాట్లాడితే ప్రజలే మీకు తగిన గుణపాఠం నేర్పుతారనివారన్నారు. ఈ కార్యక్రమంలో అరెల్లి వినయ్ కుమార్,నవీన్, ఏనుగుల సంజయ్,సామల ఆదిత్య, సందవేణి వివేక్,దేవులపల్లి వరుణ్,జంగిలి అజయ్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు ప్రచురించడంలో "సూర్య దినపత్రిక" ప్రత్యేకం

**- 'సూర్య దినపత్రిక-2026' క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్ మారుతీ రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**

ప్రజా సమస్యలు పరిచరించడంలో సూర్య దినపత్రిక ప్రత్యే కమైందని, తహసీల్దార్ మారుతీ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గంభీరావుపేట తహసిల్దార్ కార్యాలయంలో సూర్య యాజమాన్యం ముద్రించిన సూర్య దినపత్రిక నూతన 2026 క్యాలెండర్‌ను మండల విలేఖరి బొంగు మల్లేశం యాదవ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా పనిచేస్తాయని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య దినపత్రిక సేవలు అభినందనీయమని తహసీల్దార్ మారుతీరెడ్డి అన్నారు.

## శుభాకాంక్షల వెల్లువ

**సూర్య, తిమ్మాపూర్**







హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన మానకోండూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను తిమ్మా పూర్ మండలం కాంగ్రెస్ నాయకులు బొకే అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్,మండల అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు,డీసీసీ ఇన్చార్జి



గోపు మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనీల్ కుమార్, నర్సింగాపూర్ సర్పంచ్ పెరుక రవీందర్ పాల్గొన్నారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సెంటినరీ కాలనీ సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు రామగుండం-3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకరరావు, కొలిపాక వెంకటలక్ష్మ నాగేశ్వర రావు అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి మాలతి - ఎల్.వి. సూర్య నారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) సతీమణి కొప్పుల విజయ లక్ష్మ-వెంకటేశ్వర్లు, డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మార్క రాజ్ కుమార్

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని మెజార్టీ సర్పంచుల మద్దతుతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా "కొండాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింధనీ ఉపాధ్యక్షులుగా సీతా రామ పూర్ సర్పంచ్ గోగూరి లక్ష్మ ప్రధాన కార్యదర్శిగా బోయిని రమేష్ కార్యదర్శులుగా రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్, గూళ్ల రజిత (నవాబ్ పేట), కోశాధికారిగా అలువాల శంకర్ (ఉల్లంపల్లి) ఎంపిక చేయనైనదన్నారు.

## 19న జరుగు ర్యాలీ సభను విజయవంతం చేయాలి

**- సిఐటియూ**

**సూర్య, శంకరపట్నం**



ఈ నెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీ సభను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా సిఐటియూ ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్, విబి రామ్‌జీ చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లుల రద్దు కోసం దేశవ్యాప్త ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ ఉద్యమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జనవరి 8 నుంచి 18 వరకు గ్రామాల్లో విస్తృత ప్రచారం, జీపు జాతాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 19న బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారీ ర్యాలీ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో ప్రజల హక్కులు, రాష్ట్రాల హక్కులను కాలరాసిందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు సుమారు రూ. 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మండల నాయకులు ఇమ్మడి చక్రపాణి, వంగ బిక్షపతి, గడ్డం రవి, మ్యాకల రవి, వెంకటేష్, కిష్టయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.